



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ







| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 145 | ది. 9-8-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 145 | Date : 9-8-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## అమెరికాకు భారత్ భారీ షాక్: కీలక ఆయుధ ఒప్పందాలకు బ్రేక్!

### అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లను నిలిపివేయనున్న భారత్!

- ట్రంప్ విధించిన కొత్త సుంకాలే ప్రధాన కారణం
- దాదాపు రూ.30 వేల కోట్ల విలువైన ఒప్పందాలు పెండింగ్
- రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అమెరికా పర్యటన రద్దు!
- భారత్-అమెరికా సంబంధాలు దశాబ్దాల కనిష్ఠానికి పతనం
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ ఆరోపణలు



**న్యూఢిల్లీ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలను భారత్ తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా భారీ సుంకాలను విధించడంతో, ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' కథనం పేర్కొంది. ' ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తీసుకున్న ఈ అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతో పాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8I గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన చర్చలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో

- 8లో

## ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

### సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం
- మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం
- 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన
- సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు



**న్యూఢిల్లీ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించను న్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. "ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల

- 8లో

# మూడు దేశాలు ఒక్కటైతే..!

- ట్రంప్ టారిఫ్ వార్‌ను ఎదుర్కొనేందుకు జట్టు కట్టనున్న రష్యా, భారత్, చైనా..?
- అందుకు అనుగుణంగా మారుతున్న పరిణామాలు
- ఇప్పటికే రష్యాలో పర్యటిస్తున్న భారత జాతీయ భద్రతా సలహాదారు
- త్వరలో విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటన
- వచ్చే నెలలో చైనాలో మోదీ పర్యటన



**న్యూఢిల్లీ, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** అగ్రరాజ్యమన్న దురహంకారం, ఆధిపత్యధోరణితో ట్రంప్ టారిఫ్‌ల బాంబులు విసిరితే బాధిత దేశాలు జట్టుకట్టి పోరుసల్పే ప్రయత్నాలు మొదలెట్టాయా.. ? అంటే తాజా అంతర్జాతీయ పరిణామాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. వినిమయ ప్రపంచంగా పేరొందిన అమెరికాకు అన్ని దేశాల వస్తూత్పత్తులు పోటెత్తుతాయి. చాలా దేశాల ఖజానా నిండటానికి అమెరికా కొనుగోళ్లే కారణం. దీనిని అలుసుగా తీసుకుని, ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని కారణంగా చూపి తమతో వాణిజ్యంచేసే దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల గుదిబండలు పడేస్తుండటంతో ఆయా దేశాల్లో ఆగ్రహజ్వాలలు పెల్లుబికాయి. భారత్, చైనా వంటి దేశాలు అంతటితో ఆగకుండా రష్యాతో జట్టుకట్టి అగ్రరాజ్య దుందుడుకు చర్యలకు ముకుతాడు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలు ఈ వాదనలకు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పటికే భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యాలో పర్యటిస్తున్నారు. రష్యా జాతీయ భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో గురువారం ఎన్ఎస్ఏ ధోవల్ సమావేశమయ్యారు. ఇంధన, రక్షణ రంగంలో ద్వైపాక్షిక సహకారంపై చర్చలు జరిపానని ధోవల్ చెబుతున్నప్పటికీ వాస్తవానికి ట్రంప్‌ను ఎలా నిలువరించాలనే దానిపైనే ప్రధానంగా చర్చ జరిగిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ట్రంప్ దూకుడుకు ఎలా కళ్లెం వేయాలని అంశంపై చర్చించేందుకు త్వరలో భారతవిదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సైతం రష్యాకు వెళ్లి పుతిన్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడనున్నారు. గల్వాన్ లోయలో ఇరుదేశాల జవాన్ల ముష్టిఘాతం, ఘర్షణలు, 20కిపైగా భారత జవాన్ల వీరమరణంతో ఎగసిపడిన కోపాన్ని సైతం కాసేపు పక్కనబెట్టి ప్రధాని మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. చైనాకు బద్ధశత్రువైన అమెరికాను ఆర్థికాంశాల్లో ఎలా ఎదుర్కోవాలనే దానిపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ చర్చించనున్నట్లు వార్తలొచ్చాయి.

**మారుతున్న భారత్ వ్యూహం..** చైనాతో మైత్రీ విషయంలో ఇన్నాళ్లూ సమదూరం పాటించిన భారత్ ఇకపై అమెరికా కారణంగా స్నేహబంధాన్ని బలపర్చుకునే అవకాశముంది. చైనా, భారత్, రష్యా కూటమిలో తానూ చేరతానని ఇప్పటికే బ్రెజిల్ సూచనప్రాయంగా తెలిపింది. వ్యవసాయం, డైయిరీ రంగంలో అమెరికన్ కంపెనీల రాకను భారత్ అడ్డుకుంటుండటంతో ఒక దెబ్బకు రెండు పిట్టలు తరహాలో అటు సుంకాలతో, ఇటు వాణిజ్య ఒప్పందంలో తనకు అనుకూల షరతులతో భారత్ మెడలు వంచాలని ట్రంప్ చూస్తున్నారు. ఇందుకు భారత్ ససేమిరా అనడంతో ఆగ్రహంతో ట్రంప్ మోపిన టారిఫ్ ఇప్పుడు భారత్‌ను చైనాకు దగ్గరచేస్తోందని తెలుస్తోంది.

**ఏడేళ్ల తర్వాత మోదీ చైనా పర్యటన ఖరారు కావడం..** ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాను నిలువరించేందుకు ఇన్నాళ్లూ భారత్‌ను మచ్చికచేసుకునేందుకు గత అమెరికా ప్రభుత్వాలు చేసిన సఫలయత్నాలను ట్రంప్ ఒక్క టారిఫ్ దెబ్బతో నాశనంచేస్తున్నారు. 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చినరోజు మాస్కోలో దోవల్ పర్యటించడం యాదృచ్ఛికం కాదని తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందం చేసుకోవాలంటూ ట్రంప్ పంపిన దూత, అమెరికా ఉన్నతాధికారి స్టీవ్ విట్కాఫ్.. వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయిన కొద్దిగంటల తేడాతోనే ధోవల్ సైతం మాస్కోలో కీలక చర్చలు జరపడం గమనార్హం.

**షాంఘై శిఖరాగ్ర సదస్సు వేదికగా..** త్వరలో చైనాలో జరగబోయే షాంఘై సహకార సంఘం శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలిసి ట్రంప్ ప్రభుత్వ వ్యతిరేక వ్యూహాలను రచించనున్నట్లు వార్తలొచ్చాయి. ఇటీవలికాలంలో చైనా, భారత్ మధ్య సారూప్యతలు కనిపిస్తున్నాయి. రష్యా ముడిచమురును చైనా, భారత్‌లు అత్యధికంగా కొనుగోలుచేస్తున్నాయి. ట్రంప్ బెదిరింపులను భారత్, చైనా రెండూ చవిచూశాయి. దేశ స్వప్రయోజనాలు, జాతీయ భద్రతకే తాము పెద్దపీట వేస్తామని చైనా, భారత్ ఒకే తరహాలో తమ వాణిని గట్టిగా వినిపించాయి. యురేనియం, ఎరువులు, ఇతర కీలక మిశ్రమ ధాతువులను రష్యా నుంచి కొంటూ మాకు సుద్దులు నేర్పుతావా? అని రెండు దేశాలు అమెరికాపై ఆగ్రహం వ్యక్తంచేశాయి. శత్రువుకు శత్రువు మిత్రువు అన్న సూత్రాన్ని భారత్, చైనాలు తూ.చ. తప్పకుండా పాటిస్తాయని తెలుస్తోంది.

**కలిసి నడుస్తానన్న బ్రెజిల్..** తమపై ఏకంగా 50 శాతం టారిఫ్ విధించడంపై అమెరికాపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వా గుర్రుగా ఉన్నారు. " ఇంతటి భారం మోపిన ట్రంప్‌కు అస్సలు ఫోన్ చేయను. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధాని మోదీకి ఫోన్‌చేస్తా. ప్రపంచ వాణిజ్య సంస్థలో ఈ టారిఫ్‌లపై తేల్చుకుంటాం. ఈ దేశాలతో కలిసి నడుస్తా" అని డసిల్వా అన్నారు. రష్యా, ఇండియా, చైనా త్రయం మళ్లీ క్రియాశీలకం కావాల్సిన తరుణం వచ్చిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు.

## పదహారేళ్ల శ్రీసిటీ ప్రగతి ప్రస్థానం

### - 45 వేల కోట్ల పెట్టుబడులు, 31 దేశాలకు చెందిన 240౦ పరిశ్రమలతో సుస్థిర అభివృద్ధి






**తిరుపతి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** భారతదేశ పారిశ్రామిక నమూనాను మార్చి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన శ్రీసిటీ దిగ్విజయంగా తన 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష నుండి పుట్టిన శ్రీసిటీ, అనతి కాలంలోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌళిక వసతులతో, అత్యధిక పారిశ్రామిక పెట్టుబడులను ఆకరిస్తూ, దేశంలోని వివిధ పారిశ్రామిక నగరాలలో అగ్రగణ్యంగా నిలిచింది. ప్రపంచ తయారీ కేంద్రంగా : ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో తిరుపతి జిల్లాలో 2008, ఆగష్టు 8 న ప్రారంభించబడిన శ్రీసిటీ, 8,000 ఎకరాల విస్తీర్ణంలో భారతదేశంలో అతిపెద్ద ఏకీకృత వ్యాపార నగరం. ఈ పారిశ్రామిక కేంద్రం దాదాపు 45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240౦ ప్రపంచ ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు నిలయమైంది. 35 జపనీస్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తూ, దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలిచింది.తన ప్రయాణంలో శ్రీసిటీ పలు అద్భుతమైన మైలురాళ్లను అధిగమించింది. రూ. 65,000 కోట్లకు పైగా ఎగుమతులు చేపట్టింది. 65,000౦ ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. వీరిలో 52% మహిళలు ఉంటూ "స్త్రీ సిటీ" అనే బిరుదు దక్కించుకుంది. నాలుగు ఓడరేవులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలో వుంటూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఐ జి బి సి గోల్డ్-రేటెడ్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్‌తో "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" నినాదానికి ప్రతిబింబంగా అవతరించింది.

**'ఆత్మనిర్భర్ భారత్' కు కార్యరూపం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిశీల విధానాల ప్రోత్సాహంతో 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు దర్పంలా నిలిచింది. టూత్ బ్రష్‌ల నుండి ఆటోమొబైల్స్ వరకు, స్టీల్ ఫాస్టెనర్‌ల నుండి మెట్రో కోచ్‌ల వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుండి ఎయిర్ కండిషనర్‌ల వరకు విభిన్న తయారీ రంగాలకు చెందిన కోల్గేట్, మోండెలెజ్, డైకిన్, ఆల్‌స్టామ్, కెల్లాగ్స్, ఇసుజు, కింబర్లీ-క్లార్క్ వంటి గ్లోబల్ సంస్థలు దేశీయ మార్కెట్‌లకు అవసరమైన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తాయి. 60 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలను బలోపేతం చేస్తాయి.ఎయిర్ కండిషనింగ్ తయారీలో అత్యంత వ్యూహాత్మక నగరంగా ప్రాముఖ్యత సంతరించుకుంది. అన్ని ప్రధాన %ూజ% యూనిట్ల తయారీదారులు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. 2027 నాటికి శ్రీసిటీ భారతదేశ ఏసి అమ్మకాలలో 60% కంటే ఎక్కువగా మరియు దేశ ఏసి ఎగుమతుల్లో 80% వాటాను కలిగి ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ విజయం ప్రముఖ ప్రపంచ తయారీ గమ్యస్థానంగా భారతదేశం స్థానాన్ని బలోపేతం చేస్తుంది.2025లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీకి అదనంగా 2,000 ఎకరాలను కేటాయించడం దాని శ్రీసిటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను గుర్తించింది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలలో ఒకటైన ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో అడుగుపెట్టడం మరో ప్రధాన మైలురాయి. 300 ఎకరాలలో రూ. 7,000 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా 1,500౦ ప్రత్యక్ష ఉద్యోగాలు, మరిన్ని పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నట్లు అంచనా. అదే సమయంలో దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లకు స్థానిక ఉపకరణాల తయారీని ఇది పెంచుతుంది.

**శ్రీసిటీ నమూనాకు జాతీయ గుర్తింపు :** శ్రీసిటీ ప్రగతి ప్రయాణం జాతీయ దృష్టిని ఆకర్షించడం విశేషం. శ్రీసిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తయారీ రంగం ఆర్థికంగా బలపడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కితాబిచ్చారు. శ్రీసిటీ భవిష్యత్ వృద్ధి భారతదేశ జిడిపికి కీలకమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పారిశ్రామిక నమూనాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. నీతి ఆయోగ్ సిఇఒ డాక్టర్ బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం శ్రీసిటీ పర్యావరణ నిర్వహణ, ప్రపంచ సమ్మిళితత్వాన్ని కొనియాడారు. ఈ ప్రాంతం యొక్క నీటి నిల్వ వినియోగ విధానాలు, వరద నివారణ వ్యవస్థలను హైలైట్ చేశారు. జపాన్, రష్యా, యుకె, బెల్జియం తదితర విదేశీ దౌత్యవేత్తలు మరియు రాయబారులు దాని ప్రపంచ

- 8లో


## లిక్కర్ స్కాం : పవన్ ఒక్కరే సేఫ్!



**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఏపీ లిక్కర్ స్కాం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. వైసీపీ ముఖ్య నేతలు ఈ కుంభకోణంలో ఇరుక్కుని ఇప్పటికే జైలుకు వెళ్లారు. అయితే స్కాంలో కీలక నిందితుడుగా చెబుతున్న ఏ34 వెంకటేశ్ నాయుడు పాత్ర ఇటీవల సంచలనంగా మారింది. ఆయన ఫోన్ నుంచి సిట్ వెలికి తీసిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం వైరల్ గా మారాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలు అందరితోనూ ఆయన ఫొటోలు బయటకు రావడంతో లిక్కర్ స్కాంలో పాత్రధారులు అంటూ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ తో వెంకటేశ్ నాయుడు ఫొటోలు దిగడంతో వైసీపీ అటాక్ ప్రారంభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోద్బలంతోనే స్కాం జరిగిందని ఆరోపిస్తోంది. అయితే వైసీపీ ఆరోపణల్లో పస లేకపోయినప్పటికీ వెంకటేశ్ నాయుడు ఫొటోలు మాత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పార్టీల నేతలు అందరినీ ఉలికిపాటుకు గురిచేశాయి. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మంత్రివర్గ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. వెంకటేశ్ నాయుడు వంటివారితో ఫొటోలు దిగే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన మంత్రివర్గ సహచరులకు సూచించారు. వెంకటేశ్ నాయుడు ఎవరో ఎలాంటి వాడో ముందుగా చంద్రబాబుకు తెలియక పోయినప్పటికీ, నిందితుడు తనతో దిగిన ఫోటోను చూసి చంద్రబాబు షాక్ తిన్నారని అంటున్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి లోకేశ్ తోపాటు ఇతర టీడీపీ నేతలతోనూ వెంకటేశ్ నాయుడు ఫొటోలు దిగారు. అదే సమయంలో తెలంగాణలో అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులతోనూ సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు బయటపడింది. డబ్బు కట్టలు లెక్కపెడుతున్న వెంకటేశ్ నాయుడు వీడియో వైరల్ అయిన తర్వాత చాలా ఫొటోలు బయటకు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో ముఖ్యులు అందరితోనూ ఆయన ఫొటోలు ఉండటంతో ఆయన ఎవరికి సన్నిహితుడు? ఏం చేస్తుంటాడు అన్న చర్చ మొదలైంది. అయితే ఇదే సమయంలో ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాత్రమే వెంకటేశ్ నాయుడు నుంచి సేఫ్ గా తప్పించుకున్నారని అంటున్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రముఖులు అందరితోనూ వెంకటేశ్ నాయుడు ఫొటోలు బయటపడ్డాయి. ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఎప్పుడో ఒకసారి వారు కలవడం జరిగింది. సందర్భం ఏదైనా నాటి ఫొటోలు ఇప్పుడు రచ్చకు దారి తీస్తున్నాయని అంటున్నారు. కానీ, డిప్యూటీ సీఎం పవన్ మాత్రం ఈ ఎపిసోడ్ లో సేఫ్ గా ఉండటమే ఆసక్తికరంగా

- 8లో

## ఉపరాష్ట్రపతిగా తెలంగాణ నేత లక్ష్మణ్



**హైదరాబాద్, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** భారత ఉపరాష్ట్రపతిగా తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ లక్ష్మణ్ పేరు వినపడుతోంది. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి రేసులో డాక్టర్ లక్ష్మణ్ ముందున్నారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతు న్నారు. మోడీ, అమిత్ షా లకు చాలా సన్నిహితుడిగా లక్ష్మణ్ కి పేరుంది. ప్రస్తుతం పార్టీలో కీలకమైన పోస్ట్ పార్లమెంటరీ బోర్డు మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నారు. ఇప్పటివరకు పార్టీ ఇచ్చిన బాధ్యతలంటిలోనూ సమర్థవంతుడిగా, పార్టీకి లాయల్ గా ఉండటాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనకు ఉప రాష్ట్రపతిగా అవకాశం ఇచ్చేందుకు మొగ్గు చూపుతుందన్న ప్రచారం సాగుతోంది.ఈసారి దక్షిణ భారతదేశాని కే ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చే ఆలోచనలో బీజేపీ ఉన్నట్టు సమాచారం. కాగా వైస్ ప్రెసిడెంట్ ను సౌత్ ఇండియా నుంచి ఎంపిక చేస్తే, బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి నార్త్ కు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. సౌత్ ఇండియాలో బలమైన నేతగా , హిందీ , ఇంగ్లీష్ పై మంచి పట్టున్న నాయకుడిగా లక్ష్మణ్ కు గుర్తింపు ఉంది.ఇదే విషయంపై ఇటీవల జరిగిన ఎన్.డి. ఏ.పార్లమెంటరీ పార్టీ సమావేశం లో చర్చకు వచ్చినట్టు సమాచారం. ఎన్.డి. ఏ.వర్గాల్లో డాక్టర్ లక్ష్మణ్ పేరు మార్మోగుతుంది. వచ్చే నెల 9వ తేదీన పరాష్ట్రపతి ఎలక్షన్ జరగనుంది. దీంతో ఈ నెల 12న లక్ష్మణ్ పేరును ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్ ఖర్ రాజీనామా చేశారు. జగదీప్ ధన?ర్ జులై 21న అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా రాజీనామా

- 8లో

## ఈ నెల 13న అల్పపీడనం... ఏపీకి భారీ వర్ష సూచన

- ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- శనివారం ఆరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు
- ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు
- వచ్చే బుధవారానికి బంగాళాఖాతంలో అల్పపీడనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ సూచన



**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఈ నెల 13వ తేదీ (వచ్చే బుధవారం) నాటికి వాయవ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) స్పష్టం చేశాయి. దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా, పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించాయి. మరో వైపు ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రేపు (శనివారం) ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొన్నారు.

# 10116లు విరాళం అందించిన నెక్కలపు సత్యనారాయణ



**విస్సన్నపేట,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రానికి చెందిన నెక్కలపు వెంకటేశ్వరరావు పుష్పావతి జ్ఞాపకార్థం కుమారుడు సత్యనారాయణ శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం అభివృద్ధికి 10116 రూపాయలు ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు కు అందించారు. శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష ఋతువు శ్రావణమాసం శుక్లపక్షం శుక్రవారం సందర్భంగా శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారిని దర్శించుకుని విరాళాలు ఇవ్వటం జరిగిందని సత్యనారాయణ తెలియజేశారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. అనగా ఆగస్టు 9 న, శనివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు గారు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గన్నవరం మొత్తం ఏరియా, మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, స్లేట్ స్కూల్, గొల్లనపల్లి, బిబి గూడెం, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

# టాగూర్ స్మారక గ్రంథాలయం నందు ఆగస్టు 10 న డ్రాయింగ్ పోటీలు

**విజయవాడ, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** సువిశాల భారతదేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 10 న బందరు రోడ్, గవర్నర్ పేట, విజయవాడ నందు గల టాగూర్ స్మారక గ్రంథాలయం లో పాఠశాల ల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడును. ఈ కార్యక్రమాన్ని టాగూర్ గ్రంథాలయం మరియు బ్రైట్ మైండ్స్ సంయుక్త నిర్వహణ లో లయన్స్ క్లబ్ (వి.అర్. కె.వాణిజ్య) వారి ఆధ్వర్యంలో కేజీ నుండి 10 వ తరగతి వరకు పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహణ జరుగును. పలు అంశాల్లో పోటీలు నిర్వహణ ఉంటుంది అని గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి తెలిపారు.రిజిస్ట్రేషన్ కొరకు 9392993084 నంబర్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు.

# అమ్మవారికి చీర,సారే సారి సమర్పించిన వాసవి క్లబ్ సభ్యులు



**నందిగామ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** శుక్రవారం నందిగామ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కొప్పు మురళీకృష్ణ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి క్లబ్ సభ్యులు చీర,సార సమర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు మారం అమరయ్య,కేతేపల్లి పవన్,సముద్రాల సాయి, పబ్బతి రాజేష్ ,చల్లా ఆనంద్,కేతేపల్లి ఆంజనేయులు,జల్లా రవి, సముద్రాల రమేష, చల్లా శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

# వేగం వద్దు ప్రాణం ముద్దు

**-ఎస్ఐ శుభ శేఖర్ విజువల్ పోలీసింగ్**



**ఆగిరిపల్లి, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి లో పెద్ద కోటయం సెంటర్ లో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్ఐ సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. "వేగం వద్దు %-% ప్రాణం ముద్దు" అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు.విజిబుల్ పోలీసింగ్ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ లను వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటు వంటి ప్రయాణాన్ని చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని వాహనదారులకు తెలియ చేసినారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు హార్డ్ వర్క్ ఎంతో అవసరం-సిఐ డి. చంద్రశేఖర్

**-రెజొనెన్స్ కళాశాలలో నూతన విద్యార్థులను స్వాగతిస్తూ "ఫ్రెషర్స్ పార్టీ"**




**మైలవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు హార్డ్ వర్క్ ఎంతో అవసరమని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ అన్నారు. మైలవరం పట్టణంలోని రెజొనెన్స్ కళాశాల నూతన విద్యార్థులను స్వాగతిస్తూ శుక్రవారం కళాశాల ఆవరణలో "ఫ్రెషర్స్ పార్టీ" నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ చంద్రశేఖర్ హాజరయ్యారు.రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, సీ ఈ ఓ (CEO) కె. గౌతమ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని కలిగించడమే కాక, సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులకు అనుబంధాన్ని బలపరచే విధంగా సాగింది.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులనుద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. తాను విద్యార్థిదశలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే కృషి, పట్టుదల ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యారంగంలో విజయం సాధించాలంటే విలువలపై నిబద్ధత అవసరమని పేర్కొన్నారు. స్థానిక ఎస్.ఎస్.కె స్కూల్ డైరెక్టర్ జి.మోహన్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరు అని, విద్యార్థులు అందరూ కలిసి సమిష్టిగా కృషి చేసి నిట్ అండ్ ఐఐటీ అలాగే ఎంసెట్ పరీక్షలలో మంచి ర్యాంక్ సాధించి కళాశాలకు, తల్లిదండ్రుల కు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. గౌతమ్ స్కూల్ డైరెక్టర్ జి.సురేష్,మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ క్రమశిక్షణ పాటించాలనీ, ముఖ్యంగా తల్లిదండ్రుల నమ్మకాని నిలబెట్టాల న్నారు.రెజొనెన్స్ సీ ఈ ఓ కె.గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులకు సమయ పాలన, కఠోర శ్రమ ఎంతో అవసరమని వివరించారు.విద్యార్థుల ప్రతిభకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమా లు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని వెల్లడించారు.ఫ్రెషర్స్ పార్టీ ని పురస్కరించుకొని విద్యార్థులు సంగీతం, నృత్యం, వినోదంతో ఆకట్టుకున్నారు.అన్నిరకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ ఏజిఎం (AGM) యం.గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ కె. వి. జి. కె. మూర్తి మరియు ఎస్. కృష్ణ కిషోర్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బాబు బి. సి.ల మీద దాడులు సరి కాదు

- చట్టసభ లలో బి. సి.లకు 44%శాతం రిజర్వేషన్ కోసం కేంద్రం మీద ఒత్తిడి తీసుకు రండి..
- ముఖ్యమంత్రి కి డా. పోతుల నాగరాజు డిమాండ్



**అనంతపురం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రాష్ట్రములో ఒకరి మీద ఒకరు ఆధిపత్యం కోసం ప్రభుత్వంను, పోలీసులను, రాజకీయ పార్టీ లను అడ్డు పెట్టు కొని బి. సి.ల మీద భౌతిక దాడి చేస్తున్నారనీ, ఇలాంటి దాడులు మంచిది కాదననీ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి అధ్యక్షులు పోతుల నాగరాజు పేర్కొన్నారు. పులివెందుల స్థానిక జడ్పిటిసి ఎన్ని కలలో రెండు పార్టీ లు తమ రాజకీయా ల కోసం బీసీలను లను బలి చేస్తున్నారన్నారు.. ముఖ్యమంత్రికి నిజంగా రాజకీయాలలో బలహీన వర్గాలకు న్యాయం చేయాలని చిత్త శుద్ధి ఉంటే తెలంగాణ ముఖ్యమంత్రి డిమాండ్ కు మద్దతు ఇవ్వండన్నారు. బీసీలకు లకు ఆంధ్రప్రదేశ్ లో 44% శాతం రిజర్వేషన్ల ను మేము కూడా అమలు చేస్తున్నామని ప్రకటించమని కోరారు. అంతే మీ పార్టీ అధికారం లోకి రావడానికి మీరు ముఖ్యమంత్రి కావడానికి బీసీ లను బలి పశువులు చేయదన్నారు.ఆ పార్టీ లలో ఉన్న బిసి ప్రజాప్రతినిధులారా గళం విప్పండి... 56% శాతం ఉన్న బీసీలకు జరుగుతున్న అన్యాయం పైన,వివక్ష పైన,దోపిడి పైన,అవమానాల పైన, కోల్పోయిన హక్కుల పైన, కనీసం నోరు మెదపండనీ నాగరాజు పిలుపునిచ్చారు. అంతే కానీ ఆ పార్టీ లకు బానిసలుగా పని చేయవద్దన్నారు. ఆత్మగౌరవము కోసం పని చేయండనీ, బీసీలకు లకు రాజ్యాధికారం కోసం కృషి చేయండన్నారు.తెలుగు దేశం పార్టీ బి. సి.లకు చట్టసభ లలో రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేశారన్నారు. ఆ తీర్మానం కాపీ లను కేంద్రం ముందు ఉంచండన్నారు. పార్లమెంట్ లో బిసిబిల్ కోసం మీ పార్టీ ఎంపీ లను డిమాండ్ చేయమని ఆదేశాలు ఇవ్వండనీ డిమాండ్ చేశారు.ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి మీరు బీసీ లను రాజకీయాల కోసం వాడుకో వద్దు మీరు గతంలో చేసిన బిసి లకు చట్ట సభ లలో రిజర్వేషన్ కోసం పార్లమెంట్ లో మీ పార్టీ ఎంపీ లను డిమాండ్ చేయమని ఆదేశాలు ఇవ్వండనీ డిమాండ్ చేశారు. బీసీలకు కేవలం దాడులు, కేసులు, మీకు ఏమో పదవులు, ఆస్తులు, అధికారం ఇది ఎక్కడ న్యాయం...? అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మిమ్మల్ని ప్రశ్నిస్తుందని, మీకు కూడా సామాజిక న్యాయం కోసం పని చేయమని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండ

- జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు
- నేతన్నలను ఘనంగా సత్కరించిన జ్యోతుల శ్రీనివాసు



**శంఖవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయని, అవసరమైనప్పుడు ఆదుకొని కాపాడుతాయని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడలోని శ్రీ మార్కండేయ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘ కార్యాలయ ఆవరణలో జాతీయ చేనేత కార్మికుల దినోత్సవా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమానికి జ్యోతుల శ్రీనివాసు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. భావనారాయణ స్వామిని దర్శించు కున్నారు. స్థానిక చేనేత సంఘం పెద్దల సమక్షంలో నేటికీ మగ్గంపై వస్త్రాలు నేసే కార్మికులను గుర్తించి 65 మందిని ఈ సభలో జ్యోతుల శ్రీనివాసు శాలువాతో సత్కరించి, సన్మాన పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఉద్దేశించి జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ వారిలో మనో ధైర్యాన్ని నింపారు. భారత దేశంలో అతి పురాతన కుటీర పరిశ్రమ చేనేత రంగం కార్మికులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందించాలనే మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉందని తెలిపారు. అందులో భాగంగానే చేనేత కార్మికులకు జీఎస్టీ పన్నులను రద్దు చేసిందని అన్నారు. అదేవిధంగా ప్రతి చేనేత కార్మికులకు నెలవారీ పింఛన్లు ఇవ్వడంతోపాటు మగ్గం, దారాల కొనుగోలుకు ప్రత్యేక రాయితీలను ఇస్తోందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి చేనేత కార్మికుడు కూడా ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నేతన్నలను ఆదుకోవడానికి, కాపాడ్డానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని జ్యోతుల శ్రీనివాసు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ చేనేత సొసైటీ కార్యదర్శి తీడ నాగరాజు, చేనేత సొసైటీ పెద్దలు చేసెట్టి సూర్యనారాయణ, బేతా సత్యనారాయణ, మాడెం నాగేశ్వరరావు, వట్టూరి సత్యనారాయణ, పప్పు నారాయణ, చేసెట్టి పార్వతి, పంపన బాగ్యలక్ష్మి, కొల్లు మంగ, ముద్దన నాగమణి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చెర్మన్ శాఖ నాగేశ్వరరావు టనాగుడు, విద్యా కమిటి మాజీ చైర్మన్ కందా శ్రీను, వార్డు సభ్యులు గుండ్ర సీతారాం, గ్రామ జనసేన పార్టీ నాయకులు మొగిలి శ్రీను, గాది చంద్రరావు, జ్యోతుల శివ, సఖినాల రాంబాబు, శాఖ సురేష్, జీలకర్ర సూరిబాబు, కొప్పుల చక్రధర్, కాపారపు వెంకటరమణ, జ్యోతుల సీతారాంబాబు, రావుల వెంకన్న, మేడిబోయిన శ్రీను, ఆకుల అర్జున్, మేడిబోయిన సత్యనారాయణ, జ్యోతుల వాసు, అయినవిల్లి శ్రీను, పోలం త్రిమూర్తులు, జ్యోతుల గోపి, అయినవిల్లి వీరబాబు, మంతిన గణేష తదితరులు పాల్గొన్నారు.

# డాక్ యార్డ్ కేటీబీ నూతన కార్యవర్గం

- సమిష్టిగా రక్షణ రంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం
- సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత
- గౌరవ అధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు
- అధ్యక్ష, కార్యదర్శులుగా చిరంజీవి, భాస్కరరావు



**ఎన్ ఏడి జంక్షన్,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా గంట్ల శ్రీనుబాబు, అధ్యక్ష, కార్యదర్శులుగా బత్తుల చిరంజీవి, విజనగిరి భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా విరోతి వెంకటేష్, అడిషనల్ జనరల్ సెక్రటరీగా యాతము రాజ్ కుమార్, కోసాధికారిగా గనిరెడ్డి శ్రీనివాస్ తో కలిపి మొత్తం 27 మందిని నూతన కార్యవర్గంగా ఎన్నికయ్యారు. శ్రావణశుక్రవారం, వరలక్ష్మీ వ్రతం నేపథ్యంలో సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన కార్యవర్గ సభ్యులు అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తొలిసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ రంగంలో సేవ చేసే అవకాశం లభించడం ప్రతి ఒక్కరూ పూర్వ జన్మసుకృతంగా భావించాలన్నారు. అలాగే గతం కంటే మరింత వేగవంగా సంఘాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందరి సహకారంతో కేటిబి కళాక్షేత్రాన్ని నిర్మించి అందుబాటులోకి తెచ్చుకోగలిగామన్నారు. అందులో ఒక అంతస్తుకు తాను దాత కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అధికారుల, ఉద్యోగుల సంక్షేమానికి (సభ్యుల) తన వంతు కృషి చేస్తామన్నారు. రెండో సారి గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులందరికి ఆయన పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల చిరంజీవి, విజనగిరి భాస్కరరావులు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏడాదిలో వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు సభ్యుల పిల్లలకు ఉపకార వేతనాలు అందజేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇతర పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. సభ్యులకు అసోసియేషన్ నిరంతరం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం పలు తీర్మాణాలు చేసింది. మూడేళ్ల పాటు ఈ కార్యవర్గం కాలపరిమితిగా నిర్ణయించారు. అలాగే పలువురు సీనియర్ లను సలహాదారులుగా , కొందరు న్యాయవాదులను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించుకోవాలని వీరంతా నిర్ణయం తీసుకున్నారు. నూతన కార్యవర్గానికి సభ్యులంతా అభినందనలు తెలియజేశారు.

# వెల్వడం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**మైలవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** విద్యుత్ మరమ్మత్తుల కార్యక్రమంలో భాగంగా మైలవరం మండలంలోని వెల్వడం, గణపవరం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో గ్రామాల్లో నేడు అనగా 9వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచేస్తు న్నట్లు ఏఇఇ సిహెచ్ రామ మోహన రావు శుక్రవారం ప్రకటనలో తెలియజేశారు.గణపవరం మరియు వెల్వడం ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా ఏ ఇ ఇ కోరారు.

# నేడు విద్యుత్ కోత

**కృత్తివెన్ను,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** శనివారం కృతి వెన్ను అలాగే లక్ష్మీపురం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. సమయం ఉదయం 8.00 గంటల నుండి 11.30 వరకు. కావున వినియోగదారులు సహకరించగలరు.అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ జి గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గనికి చెందిన పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 23 మంది నిరుపేదలకు19,67,477/- లక్షల రూపాయలు మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భముగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కొనియాడారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు పార్టీ నేతలు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు పాల్గొన్నారు

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి బంటుమిల్లి మండల కమిటీ ఏర్పాటు....



**కృత్తివెన్ను,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బంటుమిల్లి లోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు, ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి భక్తి బృందం ఆధ్వర్యంలో,అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి బంటుమిల్లి మండల అధ్యక్షుడు బట్రాజు భిక్షాలు గురుస్వామి అధ్యక్షతన, గౌరవ అధ్యక్షుడు కొల్లా రామచంద్రరావు ( రాంబాబు) గురు స్వామి పర్యవేక్షణలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి బంటుమిల్లి మండల కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా కొల్లా రామచంద్రరావు, అధ్యక్షుడిగా బట్రాజు బిక్షాలు, ఉపాధ్యక్షులుగా పెదసింగు వెంకట నాగేశ్వరరావు, కొనకళ్ళ గిరిబాబు, కార్యదర్శిగా గుండు శ్రీనివాస్ గుప్తా, ఉప కార్యదర్శిగా మురాల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా చెక్క చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులుగా గొల్ల నాగేశ్వరరావు అబ్జా ఉమాశంకర్ శ్రీకాకుళం దుర్గారావు ఇల్లూరి కృష్ణమూర్తి వల్ల నాగ శేష వెంకట రమేష్ వాసన రామకృష్ణ రవిరాజు మాటూరి బాలనాగ సురేష్ మామిడి మహేష్ బాబు ఓరుగంటి రమేష్ తుమ్మల కృష్ణ మోతుకూరి సాంబశివరావు ఎన్నుకోబడ్డారు.

# విధ్వంసక పాలనకు నిదర్శనం వై ఎస్ ఆర్ విగ్రహాన్ని తొలగగించడం

**-దేవినేని అవినాష్, డా॥ మొండితోక జగన్మోహనరావు**



**నందిగామ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ప్రజానేత ఉమ్మడి రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని దుర్మార్గంగా, అక్రమంగా అర్ధరాత్రి సమయంలో తొలగించడం ఉన్మాదచర్య అని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు లు మండిపడ్డారు. శుక్రవారం స్థానిక గాంధీ సెంటర్లో గల దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడానికి నిరసనగా వైసీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.గత అర్ధరాత్రి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ , ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, తిరువూరు ఇంచార్జ్ స్వామి దాసు,పునూరు గౌతమ్ రెడ్డి మరియు వేలాది మంది పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కక్షపూరితంగా తొలగించిన వైయస్ ఆర్ విగ్రహం ఉన్న చోటే యధావిధిగా ఏర్పాటు చేయాలనీ వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

# వీధి కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించిన వీరవల్లి గ్రామ సర్పంచ్ పిల్లా అనిత



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బాపులపాడు వీరవల్లి గ్రామంలో వీధి కుక్కలు బెడదతో గత కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పై నడవాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్లాల్సిన రహదారిపై వీధి కుక్కలు గుంపులుగా ఉండి వేళ్లే వారి పై దాడి చేస్తున్నాయి... రాత్రి సమయంలో ట్యూషన్ ముగించుకుని ఇంటికి వెళ్లే పిల్లలు , బైక్ పై వెళ్లే వాహనదారులు పైన ఎగబడి దాడి చేస్తున్నాయి. ఈ సమస్యను సోషల్ మీడియా గ్రూపు ద్వారా ఈ విషయాన్ని సర్పంచ్ పిల్లా అనిత రామరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ పంచాయతీ సిబ్బంది చేత గ్రామంలోని అన్ని ప్రదేశాల్లో జల్లెడ పట్టి వీధి కుక్కలు పట్టుకుని వ్యాన్ లో వేరే ప్రాంతానికి తీసుకుని వదిలిపెట్టారు. వీధి కుక్కల బారి నుంచి రక్షణ కల్పించిన గ్రామ సర్పంచ్ పిల్లా అనిత, పిల్లా రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్ పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ రహదారి ప్రయాణికులకు ప్రమాదకారి

■ ఖమ్మం వరంగల్ జాతీయ రహదారికి రక్షణ కరువు
■ ఆర్ అండ్ బి అధికారుల జాడ ఎక్కడ?
■ జీతాలు వస్తే చాలు ఎవరి జీవితాలు ఏమైపోతే ఏమి అన్న తీరు ■ రోడ్డుపై అణువణున గుంటలే ప్రయాణికులకు యమపాషాలె



**తొర్రూర్ ఆగస్టు 8 (వార్తా ప్రభ)** పేరుకే ఎన్ హెచ్ 563 వరంగల్ టూ ఖమ్మం జాతీయ రహదారి, కానీ ప్రయాణికులకు ప్రమాదకారిగా మారింది. తొర్రూర్ నుండి దంతాలపల్లి వెళ్లే వైపు అణువణున గుంతలు ఉండడం మూలంగా నిరంతరం ప్రయాణిస్తున్న ప్రయాణికులు మాత్రం ప్రాణాలు అరిచేతుల పెట్టుకొని ప్రయాణించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాలు మారిన పరిపాలన తీరులో మార్పు లేకపోవడమే దీనికి కారణమా, పాలకుల నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా తెలియదు కానీ మెయిన్ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చే నాధుడే లేకపోవడం విశేషం. రహదారుల భద్రత కోసం ప్రభుత్వాలు ఆర్ అండ్ బి అధికారులను ఏర్పాటు చేసినప్పటికీ రోడ్లపై ఎలాంటి పర్యవేక్షణలు చేయకుండా "కంచ చేను మేస్తే కాపు ఎవరన్నా చందంగా"వ్యవహరించడం మూలంగా రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమ్యం చేరే అవకాశం కనిపించడం లేదు. ప్రయాణించే రహదారిపై ప్రయాణికుల ప్రాణాలు ఏ క్షణంలో గాలిలో కలుస్తాయో తెలియకుండా పోయింది. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న అధికారులు లక్షణంగా గుంతలను పూడ్చకుండా వదిలేయడంతో ఎవరిని ఏ క్షణంలో యమపాశం వెంటాడుతుందో తెలియని తీరుగా రహదారులు మారడం శోచనీయం. నిరంతరం ఈ రహదారి పైన వందలాది వాహనాలు గుంతలను తప్పియవు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి, అనేకమంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. కానీ ఆరు ఇండియా అధికారులు మాత్రం మొద్దు నిద్ర విడకపోవడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి రహదారుల పై ఉన్న గుంతలను పూడ్చి, ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ మరియు బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి ,ఆగస్టు 8(వార్తాప్రభ):**కూకట్ పల్లి సర్కిల్, బాలానగర్ డివిజన్, ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ మరియు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆలయాన్ని దర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యహవచనం, అభిషేకాలు,హోమాలు,శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి బొడ్రాయికి ఎంతో ప్రతిష్ఠ ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణా వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్,తిరుపతయ్య, రాము,గిరి సాగర్,శేఖర్ రెడ్డి,అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో స్వగ్రామానికి చందు

**-కాంబోడియా నుంచి క్షేమంగా ఇంటికి చేరిక**

**-మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు.**

**మంగళగిరి:ఆగస్టు 8, (వార్తాప్రభ)** ఉద్యోగం కోసం కాంబోడియా వెళ్లి కష్టాల్లో చిక్కుకున్న మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక గ్రామానికి చెందిన వేమవరపు చందు... రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో విముక్తి లభించింది. గుంటూరు జిల్లా మంగళగిరి తాడేపల్లి -నగరపాలక సంస్థ పరిధి పెనుమాక కు చెందిన వేమవరపు చందు ఇంటర్ వరకూ చదివి కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విజయవాడలో క్యాటరింగ్ నిర్వహించుకుంటూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలల క్రితం వింజనంపాడులో జరిగిన తన సోదరి వివాహ కార్యక్రమంలో పర్చూరుకు చెందిన మోజెస్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. అతని మాటలు నమ్మిన మధు ఈ ఏడాది జూన్ 24వ తేదీన ఉద్యోగం కోసం కాంబోడియా వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత అసలు విషయం తెలిసి అవాక్కయ్యాడు. చందును సైబర్ క్రైమ్స్ చేయాలంటూ మోజెస్, అతని ముఠా సభ్యులు వేధింపులు చేయడం ప్రారంభించారు. దీనికి చందు అంగీకరించకపోవడంతో చీకటి గదిలో బంధించి తిండి కూడా సరిగా పెట్టకుండా చిత్రహింసలకు గురి చేశారు. దీనికి తోడు అక్కడి వాతావరణ పరిస్థితులకు యువకుడు చందుకు గొంతు నుంచి గుండె వరకూ ఇన్ఫెక్షన్ అయింది. ఎలాగైనా సైబర్ ముఠా చెర నుంచి బయటపడాలనే ఆలోచనలో ఉన్న చందు హాలో డాట్ నారా లోకేష్ కు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించాడు.

# ప్రజలంతా పరిసరాలలో పరిశుభ్రత పై తగు జాగ్రత్తలు వహించాలి.

## శాసన సభ్యులు అరికెపూడి గాంధీ




**శేరిలింగంపల్లి,ఆగష్టు 8 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పాదయాత్ర చేస్తూ తనిఖీలు చేసి పారిశుధ్య పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,డీసీ గంగాధర్, ఏఎంఓహెచ్ శ్రీనివాస్ మరియు జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీ-లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు,సీజనల్ డిసీజ్ నివారణ అంశాలు క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని అన్నారు.పారిశుధ్య పనులు మరియు దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు పిఏసీ చైర్మన్ గాంధీ సూచించారు.ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి అయిన ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతం చేయాలని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల భద్రత పెంపొందించడంలో భాగంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్‌ను కూడా జీహెచ్ఎంసీ నిర్వహిస్తుందని తెలియచేసారు. ప్రజలు కూడా జి.ఎచ్.ఎం.సి సిబ్బందికి సహకరించి చెత్తను వీధుల్లోనూ కాలువలోను వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని పిఏసీ చైర్మన్ గాంధీ సూచించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు,ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.తడిగా ఉన్న కరెంట్ స్తంబాలలో విద్యుత్ ప్రవహించి షాక్ కొట్టే ప్రమాదం ఉంది కాబట్టి వాటికి దూరంగా ఉండాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఇ.ఇ గోవర్ధన్ గౌడ్, ఎ.ఎం.ఒ.ఎచ్ శ్రీనివాస్,ఎ.సి.పి జిషాన్, యూ.బి.డి మేనేజర్ మనోహర్ రెడ్డి,వెటర్నరీ ఆఫీసర్. దీపాంకర్ పాల్, పి.ఓ రాజశేఖర్,సి.ఓ ముస్తఫా,ఎస్.ఆర్.పి ఎ. సత్యనారాయణ, డి.ఇ రమేష్,ఇంజినీరింగ్ విభాగం ఎ.ఇ రాజీవ్,వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్,ఎంటమాలజి ఎ.ఇ తేజ శ్రీ, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు,యూ.బి.డి సూపర్వైజర్ నాగ రాణి,టి.పీ.ఎస్ మధు,ఎన్.ఎ.సి విశ్వనాథ్,జి.ఎచ్.ఎం.సి విభాగాల సిబ్బంది నాయకులు,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఆత్మ సంతృప్తి

## అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా





**హైదరాబాద్ :ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** సేవా కార్యక్రమాలతో ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అన్నారు. డబ్బుకు ప్రాముఖ్యత లేదని, మనతో ఉండేవి మన సంకల్పం, సంస్కారాలు మాత్రమే అని అన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ లో రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ రాధే రాధే గ్రూప్ స్థాపించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొనే అవకాశం లభించిన నా అదృష్టాన్ని మాటల్లో వర్ణించలేనన్నారు. రాధే రాధే గ్రూప్‌కు చెందిన సతీష్ గుప్తా, జగత్‌నారాయణ్ అగర్వాల్, రామ్ ప్రకాష్ జీ అగర్వాల్, మహేష్ అగర్వాల్ ఈ కుటుంబంతో అనుబంధం ఏర్పరచుకునే ఈ గొప్ప అవకాశాన్ని తనకు కల్పించడం అదృష్టమన్నారు. ఒక రోజు అన్నదానం చేయడం సాధ్యమే కానీ రోజూ చేయడం దాదాపు అసాధ్యం అని, కానీ రాధే రాధే గ్రూప్ ఈ అపోహను తొలగించిందన్నారు. రాధే రాధే గ్రూప్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే అని అనిరుధ్ పేర్కొన్నారు.

**'నేను' కాదు 'మనం' అనే భావనే రాధే రాధే గ్రూప్ స్ఫూర్తి : సతీష్ గుప్తా** రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భావోద్వేగానికి గురైన గ్రూప్ కన్వీనర్ సతీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఈ గ్రూప్‌లో 'నేను' అనే భావన కాకుండా 'మనం' అనే భావన జాగృతమైంది. అందుకే ఈ బృందం ఈ పనిని క్రమం తప్పకుండా చేయగలుగుతోంది. మేము కేవలం నిమిత్తమాత్రులంబీ చేయించేవాడు మరియు చేసేవాడు ఆ భగవంతుడే అని అన్నారు.


**అందరి సహకారం...అందరి ప్రయత్నం : రామ్ ప్రకాష్ అగర్వాల్** అందరి సహకారంతో, అందరి కృషితో రాధే రాధే గ్రూప్ నేడు తన ప్రథమ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ సందర్భంగా రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ కన్వీనర్ రామ్ ప్రకాష్ అగర్వాల్ మాట్లాడుతూ "అన్నదానం వల్ల ఎంత ప్రయోజనం కలిగిందో ఆ దేవుడికే తెలియాలి, కానీ మాకు కలిగిన వ్యక్తిగత ప్రయోజనం ఏమిటంటే, ఈ నెపంతో 'రాధే రాధే' అని జపిస్తూ భగవంతుని స్మరించుకునే అవకాశం మాకు లభించిందని అన్నారు.

**జీవించడానికి ఒక మార్గం దొరికింది : మహేష్ అగర్వాల్** జీవిత మార్గం మరింత సులభమైంది.. ఇది భగవంతుడి ఆదేశమే అని రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ కన్వీనర్లలో ఒకరైన మహేష్ అగర్వాల్ అన్నారు. సంవత్సరం క్రితం వరకు సంపాదించడం, తినడం, నిద్రపోవడం మాత్రమే లక్ష్యంగా ఉండేది. నేను ఉదయం 11 గంటల వరకు మంచం మీదే ఉండేవాడిని. కానీ ఇప్పుడు, ఉదయం 6 గంటలకు లేచి, నా దినచర్యలను పూర్తి చేసుకున్న తర్వాత, నాంపల్లి , బేగంబజార్‌లోని సేవా కేంద్రాలకు వెళ్లాలనే తొందర ఉంటుందని తెలిపారు.

**అదంతా దేవుడి దయ: జగత్‌నారాయణ్ అగర్వాల్** రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ తన ప్రథమ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం అంతా దేవుడి దయ మరియు మా పూర్వీకుల ఆశీర్వాదమే. ఇది మాకు గర్వకారణమైన క్షణం," అని రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ కన్వీనర్ జగత్‌నారాయణ్ అగర్వాల్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**అందరి సహకారం, అందరి ప్రయత్నం : రామ్ ప్రకాష్ అగర్వాల్** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం వల్ల ఎంత ప్రయోజనం కలిగిందో ఆ దేవుడికే తెలియాలి. కానీ మాకు కలిగిన వ్యక్తిగత ప్రయోజనం ఏమిటంటే, ఈ నెపంతో 'రాధే రాధే' అని జపిస్తూ భగవంతుని స్మరించుకునే అవకాశం మాకు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సతీష్ గుప్తా, రామ్ ప్రకాష్ అగర్వాల్, సునీతా అగర్వాల్, జగత్ నారాయణ్ అగర్వాల్, రాజ్‌కుమారి అగర్వాల్, ఇ-జగన్ చంపాపేట్, శ్యామ్ సుందర్ అగర్వాల్, భగత్‌రామ్ గోయల్, నందకిషోర్ అగర్వాల్, రోహిత్ అగర్వాల్, సుమన్ అగర్వాల్, మాయారామ్‌జీ అగర్వాల్, మనీష్ చండాలియా, అశోక్ గుప్తా ఎస్.జె. గోపాల్ గోయల్, మహేష్ అగర్వాల్, కైలాష్ చంద్ కేడియా, నిర్మలా కేడియా, మనోజ్ శర్మ జీ సురేష్ సింఘల్, సోహన్‌లాల్ దహిమా, సంజయ్ గోయల్, కిరణ్ గోయల్, దీపక్ అగర్వాల్, ప్రీతికా అగర్వాల్, రాజేష్‌జీ యోగా సర్జీ, సురేష్ డాల్మియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాట వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 8, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పండుగ సాయన్న జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజా వీరుడుగా ఆయనను కీర్తించారు అని గుర్తు చేస్తూ పండుగ సాయన్న పేద ప్రజల కోసం నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడన్నారు. భారత స్వతంత్ర ఉద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు ఉద్యమాలలో ఆయన పోరాటం ఒక చరిత్ర అంతేకాకుండా ఆనాడు బహుజనుల ఐక్యత అభివృద్ధికై పండుగ సాయన్న ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసి బహుజన పేద ప్రజల ఆకలిని తీర్చారన్నారు. ఆయన 38 ఏళ్ళ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి రాబోవు తరాలకు ఆయన చరిత్రను తెలియజేయాలన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆయన విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ , ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ , కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పుట్టి శివ ముదిరాజ్ , ముదిరాజ్ యువ నాయకులు విష్ణువర్ధన్ ముదిరాజ్ , కిష్టయ్య ముదిరాజ్, భూపేష్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, దత్తు ముదిరాజ్ తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# పారిశుధ్య కార్మికులకు బియ్యం బస్తాలు పంపిణీ చేసిన మంద వెంకటేశ్వర్లు మంద రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించిన వాసిరెడ్డి మురళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, భద్రాద్రి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న మంద వెంకటేశ్వర్లు కుమారుడు మంద రాకేష్ రెండు సంవత్సరాల క్రితం మరణించగా కుమారుడి జ్ఞాపకార్థం చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీలో పనిచేస్తున్న 26 మంది పారిశుధ్య కార్మికులకు బియ్యం బస్తాలను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సిపిఐ నాయకులు జలీల్ పాషా, భవాని ప్రసాద్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతు కనీస వేతనాలు రానప్పటికీ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పంచాయతీని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల కష్టాలను తెలుసుకుని కుమారుడి జ్ఞాపకార్థంగా ప్రతి ఒక్కరికి బియ్యం బస్తాలను అందిచడాన్ని అభినందిస్తు మంద రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించి వారికి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. తన కుమారుడి అలోచనలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం పేదలకు లబ్ది చేకూరె కార్యక్రమాలు చేస్తామని మంద వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మంద సుజాత, మంద గణేష్, గోపి చందర్, రియల్ ఎస్టేట్ పాషా, పంచాయతీ సిబ్బంది అమర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పసుపు బొట్టు చీరలను పంపిణీ చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మచారిణి రెడ్డి శెట్టి నాగరాణి,





**జవహర్ నగర్, ఆగస్టు 08:(వార్తా ప్రభ)**శ్రావణ శుక్రవారం సందర్భంగాతల్లి వర మహాలక్ష్మిని ఎవరైతే భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారి అందరి కోరికలను తీర్చే కల్పవల్లి అని సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు సహధర్మచారిని అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మాచారిని రెడ్డి శెట్టి నాగరాణి అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్లోని అంగన్వాడి స్కూల్ వద్ద శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని 100 మంది గర్భిణీ స్త్రీలకు పసుపు బొట్టు చీరలను పంపిణీ చేసిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సహధర్మచారిని రెడ్డి శెట్టి నాగమణి, ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి శెట్టి నాగరాణి మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం నిర్వహించాలని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా పసుపు బొట్టు చీరలను అందజేస్తున్నానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ సభ్యులు బుడిగే సవిత గౌడ్, మౌనిక రెడ్డి, రజిత, వసంత, మౌనిక, అంగన్ వాడి టీచర్స్ బాలామని డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాప్రల్-కంది గూడలో రేపు బోనాల జాతర సందడి....

## ప్రముఖులను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు....



**నేరెడ్ మెట్, ఆగస్టు 08:(వార్తా ప్రభ)** శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి భక్తి శ్రద్ధల తో బోనాలు సమర్పణ యాప్రల్, కంది గూడ ప్రాంతాల్లోని తూట్టమైసమ్మ, మహాంకాళి, నల్లపోచమ్మ, రెణుక ఎల్లమ్మ ఆలయాలు పండుగ వాతావరణంలో ముస్తాబయ్యాయి. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బోనాల జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, జవహర్‌నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానం పలికారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

# ఎడిటోరియల్

## ఫస్ట్ టైం బాబు అక్కడికి వెళ్తున్నారు !

ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారి ఒక ప్రాంతానికి వెళ్తున్నారు. ఆయన తొలిసారి వెళ్ళడమేంటి అని అనుకోవచ్చు. సుదీర్ఘకాలం ఉమ్మడి ఏపీకి విభజన ఏపీకి సీఎం గా ఉన్న బాబు పర్యటించని ప్రాంతాలు లేవు అని అంతా అంటారు. ఇక ఒకసారి కాదు అనేక సార్లు బాబు ఏపీలో చాలా ప్రాంతాలలో పర్యటించారు. అయితే ఆయన నాలుగవ సారి సీఎం అయిన తరువాత తొలిసారి ఆ ప్రాంతానికి వస్తున్నారు అన్నదే ఇక్కడ వార్తా విశేషం. ఇంతకీ ఆ ప్రాంతం ఏంటి అంటే ఉమ్మడి ఏపీలోని గిరిజన ప్రాంతం అయిన పాడేరు. అల్లూరి జిల్లాగా ఏర్పాడిన తరువాత తొలిసారి బాబు పాడేరుకు వస్తున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. ఈ నెల 9న అంటే శనివారం బాబు పాడేరులో పర్యటిస్తారు. దానికి తగిన ఏర్పాట్లు అయితే పూర్తి అయ్యాయి. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బాబు పాడేరుకు వస్తున్నారు. గిరిజన ప్రాంతం నుంచే ఆయన ఆదివాసీలకు పెద్ద ఎత్తున వరాలు ప్రకటిస్తారు అని అంటున్నారు. ఇక చూస్తే కనుక ముఖ్యమంత్రి శనివారం ఉదయం పది గంటలకు పాడేరు మండలం లగిసపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకుంటారు. ఆయన అక్కడ నుంచి 10.25 గంటలకు వంజంగి గ్రామానికి బయలుదేరి వెళతారు. వంజంగి గ్రామంలో దేవాలయ సందర్శన తో పాటు ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో భాగంగా గిరిజనులతో భాగస్వామ్యం ఉంటుంది. వారి గృహాలను సైతం బాబు ముఖ్యమంత్రి హోదాలో సందర్శిస్తారు. అంతే కాదు గిరిజనులు స్వయంగా పండిస్తున్న పంటలను అడిగి తెలుసుకుంటారు. కాఫీ తోటల రైతులతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అదే విధంగా చంద్రబాబు దాదాపు మూడు గంటల పాటు వంజంగి గ్రామంలోనే ఉంటారు. అక్కడ ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు పలు ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. ఇక చంద్రబాబు బహిరంగ సభలో గిరిజనులకు ఎన్నో వరాలు ఇస్తారని అంటున్నారు. ఇలా విశాఖ జిల్లా ఏజెన్సీలో సీఎం చంద్రబాబు బిజీ షెడ్యూల్ ఉండనుంది. ఆయన మధ్యాహ్నం అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం రెండున్నర గంటలకు లగిసపల్లిలోని హెలిప్యాడ్ కు చేరుకొని విజయవాడకు బయలుదేరి వెళతారు. ఉత్తరాంధ్ర మొత్తం అసెంబ్లీ సీట్లూ ఎంపీ సీట్లూ కూటమి వశం అయినా పాడేరు అరకు అసెంబ్లీ సీట్లూ అలాగే అరకు ఎంపీ సీటూ వైసీపీకి దక్కాయి దాంతో గిరిజనంతో మమేకం కావడం ద్వారా వాటిని తమ వైపు తిప్పుకోవాలన్న ఆలోచన అయితే కూటమిలో ఉందని అంటున్నారు. ఇప్పటికే అనేక సార్లు ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ పాడేరు అరకు పర్యటనకు చేపట్టారు. చంద్రబాబు మాత్రం నాలుగవ సారి సీఎం అయ్యాక రావడం ఇదే తొలిసారి. దాంతో వైసీపీకి కంచుకోట లాంటి ఏజెన్సీలో బాబు పర్యటన ఆసక్తిని రేపుతోంది.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి- సిపిఎం



: మచిలీపట్నం ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ను వ్యతిరేకించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మచిలీపట్నం నవకళ సెంటర్లో ఎస్ ఐ ఆర్ కు వ్యతిరేకంగామచిలీపట్నం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఓటర్ల జాబితాలు తప్పులు తడకగా ఉన్నాయని, ఎన్నికల కమిషన్ కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారిపోయిందని వై.ఎన్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తాజాగా ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కును హరించే విధంగా పావులు కదుపుతోందన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్య సంఘాలు సంఘటితంగా పోరాడి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియు మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వాకా. రామచంద్రరావు కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే వి గోపాలరావు మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ ,ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి దుర్గా ప్రసన్నడు, బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు ఎండీ యునస్, కేవీపీస్ నగర అధ్యక్షులు ఎం. ఏ బెనెర్జ్, ఏ. ధర్మపూరి, ఈ డే రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జగ్గయ్యపేట ఆగష్టు 8 (వార్తప్రభ)**జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో 21 22 23 24 వార్డులలో జిల్లా పరిషత్తు బాలికలఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 251 మంది వైద్య సేవలు పొందారు. వీరిలో కంటి వైద్యం పొందినవారు 141, దంత వైద్యం నకు సంబంధించినది 39 మంది, జనరల్ వైద్య విభాగంలో 71 మంది కి, వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఎక్రే 3, ఈసీజీ 14, బ్లడ్,షుగర్ టెస్ట్ 251 మందికి పరీక్షలు నిర్వహించి ఉన్నారు . అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేయబడినవి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గొట్టే నాగరాజు మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, శిబిర కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశా వర్కర్లు, ఫౌండేషన్ వాలంటీర్లు, వాగ్దేవి కాలేజీ బీఎస్సీనర్సింగ్ విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు పాల్గొని శిబిరానికి సహాయ సహకారాలు అందించారు.

## అమ్మ ఆకాంక్ష

శ్రద్ధగా చదవాలి
బుద్ధిగా మసలాలి
హద్దులోన ఉంటూ
వృద్ధిలోకి రావాలి
పువ్వులా ఉండాలి
దివ్వెలా వెలగాలి
నవ్వులే రువ్వుతూ
గువ్వలా ఎగరాలి
చుక్కలా పొడవాలి
మొక్కలా ఎదగాలి
చక్కని మార్గంలో
మక్కువతో నడవాలి
పల్లె మనసుండాలి
మల్లెలా మారాలి
ఎల్లరికి సాయపడి
ఉల్లాసమొందాలి



గద్వాల సోమన్న
9966414580.

# సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 8 :- (వార్తా ప్రభ ప్రతినిధి)**సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్ అని 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు అన్నారు. కొత్తపేటలోని సుబ్బరామయ్య వీధిలో ఉన్న ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ సమాజంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పాజీరావుకు బ్రహ్మ కుమారి సోదరీమణులు శాంతా బేహన్, పద్మజ ఆయనకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించి ఆత్మీయ అనురాగాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ఆడపడుచులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్న చెల్లెళ్లు, అక్క తమ్ముళ్లు రక్షాబంధన్ కార్యక్రమం సుఖ సంతోషాలతో ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలని చెప్పారు. మహిళా శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం స్త్రీ శక్తి పేరుతో ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నదన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని,కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో సంక్షేమం - అభివృద్ధి సమ స్థాయిలో జరగాలని కోరుకుంటునట్లు తెలిపారు.



# క్యారీ బ్యాగులు అమ్మకాలు అపలేని దమ్ములేని అధికారులూ..

- కాస్త ఆలోచించండి.. చిరు వ్యాపారులపై మీ మీ ప్రతాపాలు సరైనదేనా....
- బడా ప్లాస్టిక్ డీలర్లు అంటే భయమా...ఏదైనా ప్రలోభమా?

**యేమినేని వెంకట రమణ**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో నిషిద్ధ క్యారీ బ్యాగులు వియోగం నియంత్రణ కోసం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది చిరువ్యాపారులను వెంటాడి వెంటాడి జరిమానా విధించడం అభినందనీయమే.. పైగా అన్నిటన్నులు నిషిద్ధ క్యారీ బ్యాగులు పట్టుకొన్నాము. ఇన్ని లక్షలు రూపాయల జరిమానా విధించామని ఘనంగా ప్రకటించి తమ గొప్పతనాన్ని పత్రికా ముఖంగా చాటుకోవడమూ జరుగుతుంది. మురుగు నీటిలో దోమలు నివారించకుండా రికార్డులు కోసం ఉత్తుత్తి దోమలు నివారణ మందు స్ప్రే చేసినట్టుగా ..అసలు మూలలను పట్టించుకోకుండా క్యారీ బ్యాగులు వాడుతున్నారని, వినియోగదారులకు ఇస్తున్నారని చిరు వ్యాపారుల వెంట పడుతూ జరిమానా విధించడం సబబేనా...వి ఎమ్ సి ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలి. విజయవాడలో ఉత్తరాది నుండి వచ్చిన వలస వ్యాపారులు. ప్లాస్టిక్, నిషిద్ధ క్యారీ బ్యాగులు అమ్మకాల ఎదురులేని సామ్రాజ్యాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొన్నారనేది విఎంసీ అన్ని స్థాయిలో అధికారులకూ తెలిసిందే.... అస్సలు నగరంలో క్యారీ బ్యాగులు అమ్మకాలకు అనుమతులు మంజూరు చేయకుండా కట్టడి చెయ్యాల్సిన వారే ..నియంత్రణ లేకుండా అనుమతులు ఎందుకు ఇస్తున్నట్లు.... అమ్మేవాడిపై చర్యలు తీసుకోకుండా చిరు వ్యాపారులు, వినియోగదారుల చర్యలు తీసుకోవడం లోని అంతర్యం అధికారులే చెప్పాలని పలువురు బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులూ మీకు దమ్ముంటే బడా వ్యాపారులు, నిషిద్ధ క్యారీ బ్యాగు ల హొల్ సేల్ వ్యాపార స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించండి... అది చేతకానప్పుడు చిరు వ్యాపారులను వెంటాడకుండా చేతగాని తనాన్ని అంగీకరించి నిషిద్ధ క్యారీ బ్యాగులు వినియాగం గురించి అవగాహన ర్యాలీలు,అవగాహన సదస్సులకు తిలోదకాలు ఇవ్వండని పర్యావరణ పరిరక్షణకు ప్రేమికుల హితవు పలుకుతున్నారు.

# వ్యర్థాలు ఎక్కువగా వచ్చే చోట కంపాక్టర్ బిన్స్ ని పెంచండి

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరం లో వ్యర్ధాలు ఎక్కువగా వచ్చే ప్రాంతాలలో కంపాక్టర్ బిన్స్ సంఖ్యను పెంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఏర్ర మేడ రోడ్డు, బోయపాటి మాధవరావు వీధి, క్రీస్తు రాజు పురం, డెంటల్ కాలేజ్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ సర్వీస్ రోడ్డు, బి ఆర్ టి ఎస్ రోడ్డు, నరసరాజు రోడ్డు, అయోధ్య నగర్ ప్రాంతాలన్నీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బోయపాటి మాధవరావు వీధిలో పర్యటించి అక్కడ కంపాక్టర్ బిన్స్ ని ఏర్పాటు చేయాలని, అధికారులు విజయవాడ నగర పరిధిలో ప్రాంతాలన్నీ పర్యటించి వ్యర్ధాలు ఎక్కువగా వచ్చే చోట ఎక్కువ కంపాక్టర్ బిన్స్ ని ఏర్పాటు చేసి వ్యర్ధాలు రోడ్డుపైన పడకుండా చూసుకునే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కంపాక్టర్ బిన్స్ ఏర్పాటుచేసిన చోట ఎప్పటికప్పుడు వ్యర్ధాలను తొలగించాలని వ్యర్ధాలు తొలగింపులో ఎటువంటి అలసత్వం వహించరాదని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారుపారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని, ప్రతిరోజు ఇంటి వద్దనే విభజించి చెత్తను సేకరించాలని ప్రజలకు చెత్తను విభజించే ప్రక్రియను పూర్తిగా వివరించి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించే పద్ధతిని అలవాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్యనగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, త్రాగునీటి, వాడుకనీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉండరాదని అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.



# ఎస్ ఎస్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవం.




**మచిలీపట్నం ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం స్థానిక జవ్వారి పేట నందు శుక్రవారం ఎస్ ఎస్ బ్యూటీ పార్లర్ ను నూతనంగా ప్రారంభించారు. మగువులకు అతి తక్కువ ధరలకే నాణ్యతతో కూడిన బ్యూటీ సేవల అందిస్తున్నారు. ఈ సందర్భంగా బ్యూటిషన్ వేముల దుర్గ మాట్లాడుతూ మచిలీపట్నం లో నూతనంగా ఎస్ ఎస్ బ్యూటీ పార్లర్ లో యువతులకు బ్యూటీ టిప్స్ తో పాటు సేవలు అందిస్తున్నామన్నారు. బ్యూటీ పార్లర్ తక్కువ ధరకే ప్యాకేజ్ సదుపాయం అందిస్తున్నామన్నారు. వివాహాలకు, శుభకార్యాలకు మేకప్ లు , త్రెడ్డింగ్ వ్యాక్సిన్ డిటెన్ , నేయిల్ కేర్, మెహందీ , ఫుట్ కేర్, మెహందీ , హెయిర్ స్ట్రెట్నింగ్ ,బ్రైడల్ మేకప్ హెయిర్ కటింగ్ హెయిర్ స్టైల్, నేచురల్ ఫేషియల్ క్రీమ్స్ ఉపయోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల వాణి, మల్లెల శ్రీ లక్ష్మి, కొంచెపు అనురాధ, వాసా హేమలత, చల్ల మౌనిక, గంట సుస్మిత, వేముల శ్రావణి, సంజు, మల్లెల సుప్రతిక, కొంచెపు వాసంతి తదితరులు పాల్గొన్నారు.



# రమణీయం గ్రంథం సమాజానికి చుక్కాని లాంటిదే..

## అరుంభాక గ్రామ పంచాయతీ సర్పంచి కామినేని కోటేశ్వరరావు (కే కే)



**చెరుకుపల్లి మండలం ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ జర్నలిస్టు,రచయిత యేమినేని వెంకట రమణ రచించిన రమణీయం గ్రంథం నేటి ఆధునిక సమాజానికి చుక్కాని లాంటిదని రేపల్లె నియోజకవర్గ పరిధిలోని చెరుకుపల్లి మండలం అరుంభాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు (కే కే) అన్నారు. రమణీయం పుస్తకం రచయిత యేమినేని వెంకట రమణ శుక్రవారం ఉదయం తన స్వగ్రామం యేమినేని వారి పాలెం వెళ్లగా ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 2 న రమణీయం పుస్తకం విజయవాడలో కే బి ఎన్ కళాశాల్లో విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి చేతులు మీదుగా ఆవిష్కరించిన విషయం తెల్సిందే. తాను రచించిన పుస్తకాన్ని రచయిత రమణ సర్పంచ్ కోటేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసి తన పుస్తకాన్ని, మెమెంటోని, అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ..మార్కెట్లోకి వచ్చిన ఆ పుస్తకాన్ని ఆసాంతం చదివానని నేటి ఆధునిక సమాజంలో మనుషులకు,మమతానురాగాలకు విలువ లేకుండా అంతా డబ్బు మాయమైందని రమణ రాసిన కథనాలు చదివితే కొందరికైనా కనువిప్పు కలుగుతుందన్నారు. సామాజిక హితవు కోరి రమణ రాసిన రమణీయం పక్కదారి పడుతోన్న వారికి చుక్కానిలా పనిచేస్తోందని ఆయన అన్నారు. ఇలాంటి పుస్తకాలు రమణ ఇంకా ఎన్నో రాయాలని ఆకాంక్షించారు. తనను దీవించిన కోటేశ్వరరావు కి రచయిత యేమినేని వెంకట రమణ కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు మేలు జరిగేలా పనిచేయాలి

- మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్సీ హరిప్రసాద్ సూచన
- మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 8 (వార్తా ప్రభ ప్రతినిధి): రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ లను జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ ఆధ్వర్యంలో మైలవరం ఏఎంసీ చైర్ పర్సన్ పొనకళ్ల నవ్యశ్రీ, మైలవరం, గొల్లపూడి ఏఎంసీల డైరెక్టర్లు ఆకుతోట లక్ష్మీ తులసి, కొండపల్లి మణికంఠ, చెరుకుమల్లి రాధిక శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నూతనంగా నియమితులైన చైర్ పర్సన్, డైరెక్టర్లను మంత్రి, ఎమ్మెల్సీ అభినందించారు. జనసేన పార్టీలో కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఏఎంసీ చైర్మన్లు, డైరెక్టర్లు రైతులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య, కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, మైలవరం మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట ఈశ్వర్, రాగాల నాని తదితరులు పాల్గొన్నారు.

## తాడినాడ పోలరాజ్ పంట కాలువ పూడికతీత పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కామినేని.

**కలిదిండి ఆగస్టు 8 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం, తాడినాడ గ్రామములో పోలరాజ్ పంట కాలువలో పంటి మీద మెషిన్ తో పూడిక తీత పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, తాడినాడ ఎన్డీఏ నాయకులు, నీటి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండిన వరి పంట పొలాలు,కన్నీరుమున్నీరు అవుతున్న రైతులు.

**తక్షణమే ఆదుకోవాలి.ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ.**





**ముదినేపల్లి ఆగస్టు 8 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ వరి పంట పొలాలు ఎండిపోయి,నష్టపోతున్న రైతులను వెంటనే ఆదుకోవాలని అన్నారు.సాగునీరు లేక పంటలు ఇప్పటికే బీటలు వాడుతున్నాయని, వెంటనే సాగు నీరందించాలని,ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం లోని రైతులు నిరసన తెలిపారు. నీరందించకపోతే పంటలను కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు,వెంటనే స్పందించి పంట పొలాలకు నీరు అందించాలని కోరారు.నీరు పంట పొలానికి అందించుకోకుండా సముద్రాలకు పంపేయడం,వలన తమ పంట పొలాలకు సాగునీరు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అలాగే యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,రామిశెట్టి కొండా,పోతుంబోయిన కనకదుర్గరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు పేరం ధర్మ,అన్నే సురేష్ కుమార్,కొంటి నాని,రామిశెట్టి అబిలాష్,తుమ్మ రామశాస్త్రి, బండారి మోహన్,పాల రంగారావు,బిరం మూర్తి, ఆకుల ఈశ్వర్,మరియు రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరిగా దర్శనమిచ్చిన శ్రీ నాగసత్యమ్మ అమ్మవారు



**జగ్గయ్యపేట ఆగష్టు 8 (వార్తప్రభ)** పట్టణ సమీపంలోని వి ఎస్ పి జేఎల్ఎం క్వార్టర్స్ సమీపంలో గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలను అనంతరం వివిధ రకాల కూరగాయలు పండ్లతో ఆలయ అర్చకులు టి ఎల్ ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్ లు అమ్మవారికి శాకాంబరి అలంకారం నిర్వహించారు. జేఎల్ఎం ఇన్చార్జ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వి ఎస్ పి జేఎల్ఎం ఉద్యోగులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వెంకట త్రిమూర్తులు వనామి హేచరీని ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**ముదినేపల్లి ఆగస్టు 8 (వార్తా ప్రభ)**ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలం, వైవాక గ్రామములో గుడాల వెంకట త్రిమూర్తులు మరియు గుడాల వెంకట బాల నాగరాజు చే నూతన వ్యాపారం వెంకట త్రిమూర్తులు వనామీ హేచరి,ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతుతూ,నాణ్యమైన స్పాన్ మరియు సీడ్ ను అందిస్తూ, ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో రెవిన్యూ అధికారి కే ఆంధ్ర బాబు మృతి



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 8( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామ రెవిన్యూ అధికారి కె.ఆంధ్రబాబు శనివారం రాత్రి అనారోగ్య కారణంతో మరణించినారు... వీరి మరణం తో అనిగండ్ల పాడు గ్రామం లో విశాద చాయలు అలు ము కున్నాయి

# శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో రెండో రోజు వైభవంగా జరిగిన వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో జరుగుతున్న దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ వేడుకలు వరలక్ష్మి వ్రతం శుక్రవారం రెండోరోజూ ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు.అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి,పద్మావతి దేవి, ఆండాళ్ మరియు మహా వారాహి, రాజ్య శ్యామల, శ్రీ ప్రత్యంగిరా పర దేవత నగరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న అమ్మవారి ఆలయం నుండి శుక్రవారం సాయంత్రం నగరోత్సవం నిర్వహించగా ఆ ఊరేగింపు సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా మిల్క్ ఫ్యాక్టరీ కొత్తూరు తాడేపల్లి రోడ్డుపై చిట్టినగర్, సొరంగం, సితార సెంటర్ మీదుగా కబేలా అక్కడ నుండి అమ్మవారి శక్తి పీఠం వద్దకు చేరుకుంది. ఈ నగరోత్సవానికి పురవీధులు పులకించాయి. స్థానిక భక్తులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. నగర మహెూత్సవంలో శ్రీ దేవి కరుమారి అమ్మ దివ్య మంగళ దర్శనం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి,పద్మావతి దేవి, ఆండాళ్ మరియు మహా వారాహి, రాజ్య శ్యామల, శ్రీ ప్రత్యంగిరా పర దేవత నగరోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## తల్లిపాల విశిష్టతను అందరూ తెలుసుకోవాలి

**ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయ శేఖర్**





**విజయవాడ ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** తల్లిపాల విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోలా విజయశేఖర్ అన్నారు. లయిన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడికా, పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపును పురస్కరించుకొని శుక్రవారం సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా విజయశేఖర్ మాట్లాడుతూ పసిబిడ్డలకు సృష్టిలో తల్లిపాలు కన్నా అమృతం మరోకటి లేదన్నారు. తల్లిపాల గురించి ప్రచారం చేయాల్సి రావటం బాధాకరమన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని తమ చుట్టూ ఉన్న సమాజాన్ని జాగృతం చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు దీనిపై అపోహాలు వీడాలన్నారు. తల్లిపాలు బిడ్డలకు ఇవ్వటం వలన వారికి సైతం మేలు జరుగుతుందని వివరించారు. లయిన్స్ ప్రముఖులు దామర్ల శ్రీశాంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పీ హరిప్రసాద్, కార్యదర్శి పీ లక్ష్మీశ్రీనివాస్, కోశాధికారి గుర్రం లక్ష్మీనారాయణ లయిన్స్ ప్రముఖులు దేవతి నాగేశ్వరరావు తదితరులు నిర్వహించారు.

## నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పట్ల ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

**50 సంవత్సరాలు దాటిన క్షవర వృత్తి వారిని పింఛన్లు కూడా మంజూరు చేయాలి**

**నాయి బ్రాహ్మణ అంక్షేమ ఉద్యమ నేత అన్నవరపు బ్రహ్మయ్య**



**విజయవాడ వశ్చిమ ఆగన్ట 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్లో హెయిర్ కటింగ్ సెలూన్ నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులకు నెలకి 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఉచిత విద్యుత్ కేవలం పత్రిక ప్రకటనకే పరిమితం కాకుండా ఈ మేరకు తక్షణం అమలయ్యే విధంగా జీవో విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలే కాకుండా చేతివృత్తులు చేసుకునే నాయి బ్రాహ్మణులు, చేనేత కార్మికులు వంటి వారికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడం నాయి బ్రాహ్మణులు ఎప్పటికీ మరిచిపోరన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలతో పోటీ ఎదుర్కొంటున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం వారు కార్పొరేట్ మార్కెట్లో నిలబడటానికి ఎంతో ఉపకరిస్తుందని బ్రహ్మయ్య తెలిపారు. నాయి బ్రాహ్మణులు నిర్వహించే క్షురకర్మ కారణంగా 50 సంవత్సరాలకి చూపు తగ్గిపోవటం వంటి ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అందువల్ల సంప్రదాయంగా సెలూన్లు నిర్వహించే 50 సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణు లకు పెన్షన్ సదుపాయం కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పౌష్టికాహారం పంపిణీ – పి ఫోర్ లో భాగస్వామ్యం వహించనున్న కర్లపాటి ట్రస్ట్



**జగ్గయ్యపేట ఆగష్టు 8 (వార్తప్రభ)**కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్లపాటి పూజ దీపక్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద మహిళలకు, వయోవృద్ధులకు పదివేల రూపాయల విలువైన పౌష్టికాహారాన్ని శుక్రవారం అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి ఫోర్ కార్యక్రమంలో తాము కూడా భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పట్టణ పరిధిలో గుర్తించిన బంగారు కుటుంబాల్లోని మహిళలకు నైపుణ్యా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో , శ్రేయస్సు సిబ్బంది, రాజశేఖర్ , రామచందర్ , ట్రస్ట్ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొటికలపూడి లంక భూముల వివాదం

**– ఠాణాకు చేరిన పంచాయితీ**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని కొటికలపూడి మెట్రోపాలిటన్ ఫీల్డ్ లేబర్ అండ్ కో –ఆపరేటివ్ సొసైటీ లంక భూముల వివాదం ముదురుతోంది. ఈ పంచాయితీ స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరింది. సేకరించిన సమాచారం ప్రకారం కొటికలపూడిలో 50 ఎకరాల లంక భూములను మెట్రోపాలిటన్ ఫీల్డ్ లేబర్ అండ్ కో – ఆపరేటివ్ సొసైటీ పేరుతో 53 మంది దళితులు సుమారు వందేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నారు. లంక భూములకు పట్టాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం సర్వే నిర్వహించడంతో ఎవరి చేతిలో ఎంత భూమి ఉందో లెక్క తేలింది. కొంత మందికి ఎక్కువ, కొంత మందికి తక్కువ రావడంతో దళితుల్లోనే రెండు వర్గాలుగా మారాయి. 50 ఎకరాల్లోని లంక భూముల్లో 20 ఎకరాలు సాగు చేసుకుంటున్న సభ్యుల మధ్య ఎలాంటి వివాదం లేదు. 30 ఎకరాలు సాగు చేస్తున్న 25 మంది సభ్యుల మధ్య వివాదం జరుగుతోంది. భూ సర్వేలో 15 మంది పది ఎకరాల్లో సాగు చేస్తుండగా, పది మంది 20 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నట్లు తేలింది. దీనిపై 15 మంది సభ్యులు అందరికీ సమాన వాటా ఇవ్వాలని కోరుతున్నారు. 10 మంది సభ్యులు వాటా ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఎవరు సాగు చేసుకుంటున్న భూమి వారే సాగు చేసుకోవాలని, తక్కువ సాగు చేస్తున్న వారికి తమ భూమి ఇచ్చేది లేదని 10 మంది సభ్యులు చెబుతున్నట్లు సమాచారం. దీంతో ఇటు 15 మంది సభ్యులు, అటు 10 మంది సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. పది మంది సభ్యులు భూమిని సాగు చేస్తుంటే 15 మంది సభ్యులు అడ్డుకోవడం వాగ్యుద్ధానికి దారితీస్తుంది. దీంతో పది మంది సభ్యులు పోలీసులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ వివాదాన్ని పరిష్కరించాల్సిందిగా గురువారం రాత్రి ఒక వర్గం పోలీస్ స్టేషన్ కు చేరుకుంది.

## పి ఎ సి ఎస్ చైర్మన్ గా కర్ల వెంకటనారాయణ



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 8 ( వార్త ప్రభ)** జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు పి ఎ సి ఎస్, చైర్మన్ గా కర్ల వెంకట నారాయణ ను ప్రభుత్వంనుండి ప్రతిపాదించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎన్ టీ ఆర్ జిల్లా వ్యవ సాయ పరపతి సహకార సం ఘం చైర్మన్, నెట్టెం, రఘు రామ్, కు విజయవాడ ఎంపి కేశినేని చిన్ని కీ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య కు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నూతన బాధ్యత ను అంకితబావంతోపనిచేస్తామని కూటమి ప్రభుత్వం కు మంచి పేరు వచ్చేలా చేస్థానన్ని తెలియజేశారు.

## వైభవంగా బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు




**విజయవాడ వశ్చిమ ఆగన్ట 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాసనమండలి మాజీ సభ్యులు, మాజీ చీఫ్ విప్ , బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ఘ నం గా నిర్వహించారు. 39 వ డివిజన్ మాజీ టీడీపీ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో రేగళ్ల ఫౌండేషన్ తరపున విద్యాధరపురం , సిమెంట్ రోడ్డులో బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.. ఈ కార్యక్రమానికి టీడీపీ యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరై టీడీపీ నేతలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా స్థానిక నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం కాండ్రేగుల రవీంద్ర చేతుల మీదుగా కూరగాయల బండిని బహుకరించారు. రేగళ్ల ఫౌండేషన్ తరపున బండిని అందించిన రేగళ్ల లక్ష్మణరావును పలువురు నేతలు అభినందించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బుద్దా ప్రదీప్, వేమూరి మల్లికార్జునరావు, కామా దేవరాజ్, సతీష్ రెడ్డి, రెంటపల్లి రవికుమార్, లంకలపల్లి ప్రసాద్, పూల దుర్గారావు, షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మహత్య చేసుకోవాలనుకున్న వ్యక్తికి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబానికి అప్పగించిన ఎస్సై శ్రీనివాస్




**కైకలూరు ఆగస్టు 8 (వార్తా ప్రభ)** తడికల పూడి గ్రామానికి చెందిన ఒక యువకుడి మనస్థాపం చెంది ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటానని తన బంధువులకు సమాచారం అందించిన వెంటనే ఉండి మరియు ఆకివీడు పోలీసు వారి యొక్క సమాచారం ను కైకలూరు టౌన్ ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు సదరు వ్యక్తి థామస్ ను కనుగొని అతనికి కౌన్సిలింగ్ చేసి కుటుంబానికి అప్పగించిన కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్,ఏలూరు జిల్లా తడికలపూడి గ్రామానికి చెందిన అందుగుల థామస్,వయస్సు,20 సంవత్సరాలు తండ్రి లక్ష్మణరావు, కులం ఎస్సీ,వ్యక్తిగత కారణాలతో తీవ్ర మానసిక ఆవేదనలోకి వెళ్లిపోయిన సంఘటనలో పోలీసులు సమయ స్ఫూర్తితో స్పందించి అతని కనుగొని ప్రాణాన్ని రక్షించారు.అందుగుల థామస్, ఈరోజు ఉదయం 6 గంటలకు,ఆప్టింగ్ డ్రైవింగ్ నిమిత్తం,భీమవరం మావుళ్ళమ్మ గుడికి వెళ్లిన థామస్,అక్కడ నుంచి తన కజిన్ అయిన రత్నారావు కి ఫోన్ చేసి 04-08-2025న ఇంటి వద్ద జరిగిన గొడవ కారణంగా తాను అవమానంగా ఫీల్ అవుతున్నానని, ఇక బ్రతకలేనని, చనిపోతానని తెలియ చేసిన దానిపై అలర్ట్ అయిన రత్నారావు తక్షణమే అతని ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో 112 ఎమర్జెన్సీ సేవలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు.ఈ సమాచారం ఆధారంగా, ఆకివీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగరాజు విషయాన్ని కైకలూరు టౌన్ ఎస్ఐ శ్రీనుకి తెలియ చేసి, థామస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నాడని అనుమానంతో వెంటనే బస్సుల్లో తనిఖీలు చేపట్టారు.కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో, థామస్ ను గుర్తించి స్టేషన్ కు తీసుకెళ్లారు.అనంతరం అతని తండ్రికి ఫోన్ చేసి పిలిపించి,థామస్ కు కౌన్సిలింగ్ నిర్వహించి, మానసికంగా స్థిరంగా ఉన్నట్టు నిర్ధారించిన తర్వాత థామస్ తండ్రికి అప్పగించిన విషయంపై కుటుంబ సభ్యులు కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ చేసినారు.ఈ సందర్భంగా కైకలూరు టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి మనిషి యొక్క జీవితంలో సమస్యలు తాత్కాలికమే, కానీ ప్రాణం ఓ అమూల్యమైన వరం. ఏ క్షణంలోనైనా ప్రజలకు సహాయం అవసరమైతే 112 ను సంప్రదించండి అని తెలియ చేసినారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీపండుగ శుభాకాంక్షలు



**హైదరాబాద్,ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళా సాధికారత కోసం ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశామని చెప్పారు. ఆడబిడ్డలకు ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్ అని పేర్కొన్నారు. కాగా, సోదర బంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారు. శ్రావణ పూర్ణిమ రోజున దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున సోదరి తన సోదరుడి మణికట్టుపై రాఖీ కట్టి, అతని దీర్ఘాయువు, మంచి ఆరోగ్యం కోసం ప్రార్థిస్తుంది. సోదరుడు తన సోదరిని జీవితాంతం రక్షిస్తానని ప్రమాణం చేస్తాడనే విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కూడా రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## సీసీ రోడ్ కు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు

**జగయ్యపేట ఆగష్టు 8 (వార్తప్రభ )** మున్సిపాలిటీ పరిధిలో లోని 9వ వార్డులో 10 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న సీసీ రోడ్ కు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. గత 10 ఏళ్లుగా స్థానిక ప్రజలు కోరుతున్న ఈ రోడ్, ప్రజల అవసరాన్ని గుర్తించి నిర్మాణానికి నాంది పలకడం ప్రభుత్వం పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , 9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు , ఇతర కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఎంమ్మెల్యే వార్డు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ నిర్మాణం ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వాట్సాప్ పాలన, పింఛన్ల పంపిణీ, విద్యా రంగంలో మార్పులు వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పులు తెచ్చినట్టు పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాహిత కార్యక్రమాల పట్ల తమ సంతృప్తిని తెలియజేస్తూ, ఎమ్మెల్యే కి మరియు మున్సిపల్ చైర్మన్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, జగయ్యపేట పట్టణంలో రోడ్లు , కాలువలు మరియు ప్రజలకు అవసరమైన అన్ని ప్రాథమిక సదుపాయాల కోసం రూ. 5 కోట్ల విలువైన టెండర్లు పిలవబడ్డాయి అని తెలిపారు. ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడం, శుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన మున్సిపాలిటీ యొక్క ప్రధాన కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు.



## రాఖీ పౌర్ణమి “రాఖీ” దుకాణాలతో కొనుగోలుదారుల సందడి



**కూకట్ పల్లి ఆగస్టు8 (వార్తాప్రభ):** రాఖీ పౌర్ణమి'ని పురస్కరించుకుని రాఖీల విక్రయాలు ఊపందుకున్నాయి.ప్రముఖ వ్యాపారులు,బాలానగర్,ఫిరోజ్ గూడ, ఫతేనగర్, కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లోని కొందరు వాటిని ఇంట్లోనే తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నాయి.మూడు నెలల ముందు నుంచే వివిధ రకాలైన సాధారణ, ఫ్యాన్సీ,వివిధ ఆకృతుల్లో వాటిని తయారు చేయడంలో సిద్ధహస్తులు.వాటి తయారీలో మహి ళలు, యువత ప్రాధాన పాత్ర పోషిస్తుంటారు. అందుబాటులోనికి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అంతర్జాలం ద్వారా కొత్త ఆకృ తులకు రూపకల్పన,చేస్తున్నారు.చిన్నారులను ఆకట్టుకునేలా పదేళ్లలోపు పిల్లలను ఆకట్టుకునే విధంగా బొమ్మ రాఖీలు ఈ ఏడాది అందుబాటులోకి తీసుకొచ్చారు. పేద, మధ్య తర గతి నుంచి మొదలు సంపన్న కుటుంబాల వారికి వివిధ రకాలైన వాటిని రూపొందిస్తున్నారు. రూ.10 నుంచి మొదలు రూ.2 వేలు, రూ.5వేలు-10 వేల చొప్పున వెండి రాఖీలు అందుబాటులోకి వచ్చాయి.వివిధ ఆకృతుల్లో ఆయా ప్రాంతాలలో కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.రిటైల్ విక్రయ దుకాణాల్లో కొనుగోలు దారుల రద్దీ నెలకొంది.పండగ సమీపిస్తుండటంతో పరిశ్రమకు ప్రాంతాలలో ఉంటున్న మహిళలు బంధువుల కోసం హోల్‌సేల్ ధరలకే వివిధ రకాలైన రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. వాటిని పార్సిల్ చేసి పంపిస్తున్నారు. చిన్నారులను ఆకట్టుకునేలు కొనుగోలు దారులతో దుకాణాలు కలకల డివిజన్ పరిధిలో రాఖీ సందడి మొదలైంది. శనివారం శ్రావణమాస వ్రతం ఉండడంతో మహిళలు దక్షిణాలకు వచ్చి రాఖీలను కొనుగోలు చేస్తున్నారు.టెంపుల్ ఏరయా తదితర ప్రాంతాలలో రాఖీ దుకాణాలు వెలిశాయి. గత రెండు రోజుల నుండి రాఖీలకు గిరాకి పెరిగింది. దీంతో రాఖీ దుకాణాలు కళకళలాడుతున్నాయి.చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు వివిధ రణాల రాఖీలను దుకాణదారులు అందుబాటులో ఉంచారు.రాత్రి సమయంలో రాఖీల దుకాణాలకు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో ఆకాతులతో రాఖీ దుకాణాలు ఆకర్షణగా కనిపిస్తున్నాయి.

## రాఖీ పండుగ స్పెషల్: ప్రయాణికులకు శుభవార్త

**హైదరాబాద్ , ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. పలు బస్ స్టాండ్లలో రద్దీని గమనించి.. రాఖీ స్పెషల్ పేరుతో బస్సు సర్వీసులను అందిస్తోంది. అంతేకాదు.. పలు రూట్లలో సర్వీసులను సైతం పెంచింది. రేపు(శనివారం) రాఖీ పండుగ ఉన్న నేపథ్యంలో హైదరాబాద్లోని అన్ని బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా సికింద్రాబాద్, జేబీఎస్, ఎంజీబీఎస్ రూట్లలో బస్సుల కోసం ప్రయాణికులకు పడిగాపులు గాస్తున్నారు. ఈ నేపథ్యంలో రాఖీ స్పెషల్ బస్సులు పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు గతేడాది రాఖీ పండుగ సందర్భంగా రికార్డు స్థాయిలో ఆర్టీసీకి లభాలు వచ్చాయి. దాదాపు 63 లక్షల మంది వరకు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చినట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. రాఖీ పండుగ రోజున రికార్డు స్థాయిలో రూ.32 కోట్ల వరకు ఆదాయం వచ్చిందన్నారు. అందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ.17 కోట్లు, నగదు చెల్లింపు టికెట్ల ద్వారా రూ. 15 కోట్ల వరకు వచ్చిందన్నారు. టీజీ ఆర్టీసీ చరిత్రలో ఇది ఆల్టైం రికార్డు అని సజ్జనార్ అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, అధికారులను సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అభినందించారు.

## మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది : మంత్రి నారాయణ

### మైపాడుగేట్ వద్ద స్మార్ట్ సిటీలో ఏర్పాటుచేస్తున్న కంటైనర్లను పరిశీలించిన మంత్రి
### కంటైనర్లు తీసుకున్న మెప్మా మహిళలకు సొంత నిధి నుండి ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి
### మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన మెప్మా మహిళలు
### ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
### మంచి చేస్తుంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఓర్వలేక పోతుంది



**నెల్లూరు, ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. ఇందులో భాగంగా మైపాడు గేట్ స్మార్ట్ సిటీ లో ఏర్పాటుచేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ పరిశీలించారు.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు..తమ ఆర్థికాభివృద్ధికి షాపులు కేటాయించి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు... అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నెల్లూరు సిటీ లో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని.. అందులో భాగంగానే తొలివిడతలో 240 షాపులు ఆమోదం తెలిపామన్నారు..ఈ ఐదేళ్లలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ఘంటా పదంగా తెలిపారు..వెయ్యి మందికి నా కుటుంబం నుంచి లక్ష రూపాయల చొప్పున ఆర్థికసహాయం అందిస్తానన్నారు.. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని..ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు..మంచి చేస్తుంటే వైఎస్సార్సీపీ ఓర్వలేకుందిని..పనిలేక కోడిగుడ్డు మీద ఈకలుపీకుతున్నారన్నారు..నేను మాటల మంత్రిని కాదని ,చేతల మంత్రిని నారాయణ తెలిపారు..ఎవరెన్ని చేసినా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాను అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంక రెడ్డి,నారాయణ రెడ్డి,శేషమ్మ,రత్నమ్మ, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ షేక్ దావుద్ అవులియా 131వ ఉరుసు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ‘బి’ కాలనీ వద్ద హజరత్ సయ్యద్ షేక్ దావుద్ అవులియా వారి 131వ ఉరుసు మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ముజావర్ ఇంటి నుంచి పుర వీధుల్లో గంధం ఊరేగింపు జరిగింది. అనంతరం దర్గా వద్ద బాబా వారికి ప్రత్యేక చాదర్ గంధం సమర్పించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఉరుసు మహోత్సవంలో కుల మతాలకు అతీతంగా భక్తులు పాల్గొని బాబా వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదానం చేశారు. శనివారం దీపారాధన నిర్వహించనున్నట్లు ముజావరు సయ్యద్ జిలాని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల కు ఇకపై ఆధార్ ఆధారిత చెల్లింపులు

### తీరనున్న బ్యాంకు కష్టాలు

**హైదరాబాద్, ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు విడుదల చేసే బిల్లుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఇకపై ఈ చెల్లింపులకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను (ఆధార్ పేమెంట్ బిల్ సిస్టం) ద్వారా నిర్వహించనున్నామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి గౌతం తెలిపారు. విడతల వారీగా విడుదల చేస్తున్న బిల్లులు సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడటంలో ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ నిర్ణయం వల్ల లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా చెల్లింపులు జరగడం లేదన్న ఫిర్యాదులు గణనీయంగా తగ్గిపోతాయన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు,వారి ఇళ్ల నిర్మాణపు దశనుబట్టి ఆన్ లైన్ ద్వారానే విడతల వారీగా బిల్లుల రూపంలో మొత్తంగా రూ.5 లక్షలను అందచేస్తున్న సంగతి తెలిసిందే.ఈ పథకం కింద ఇంతవరకు సుమారు 590 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు అందచేశారు. ఇటీవలి కాలంలో లబ్ధిదారుల నుంచి తమకు విడుదలైన బిల్లుల మొత్తాలు ఖాతాల్లో జమ కావడం లేదన్న ఫిర్యాదులు రావడంతో ఈ అంశంపై లోతుగా పరిశీలించారు. లబ్ధిదారుల బ్యాంకు ఎక్కౌంట్ల వివరాల నమోదులో పొరపాట్లు, ఐఎఫ్ సి కోడ్ లలో తప్పులు, వినియోగంలో లేని అక్కౌంట్ నంబర్లు, మొదలైన కారణాలతో ఇబ్బందులు వస్తున్నాయన్న అంశాన్ని గమనించారు. ఈ సమస్యను పరిష్కరించడంతో పాటు, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్న లక్ష్యంతో , ఆధార్ ఆధారితంగా చెల్లింపులు చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగా సుమారు 9100 మంది లబ్ధిదారులకు ఆధార్ నెంబర్ ఆధారంగా చెల్లింపులు చేయగా, వాటిలో సుమారు 9000 వరకు ఎటువంటి సమస్య లేకుండా జరిగాయి. ఈ నేపథ్యంలో బిల్లుల చెల్లింపుల ప్రక్రియ వేగవంతంగానూ, సమస్యలులేకుండాను కొనసాగేలా చూడటానికి ఇకపై అన్న చెల్లింపులను ఆధార్ అనుసంధాన ప్రక్రియ ద్వారానే చెప్పట్టనున్నామని మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం వివరించారు.

## ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**జగ్గయ్యపేట ఆగష్టు 8 (వార్తప్రభ)**పట్టణంలో కోర్టు ఎదురుగా ఉన్న రోడ్డు లో తెలంగాణకు చెందిన రాజేందర్ రెడ్డి ( 32) ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికంగా ఒక బోర్ వెల్స్ కంపెనీ లో పనిచేస్తున్న రాజేంద్ర రెడ్డి గురువారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని బలవన్మరణం చెందాడు.మృతుడది తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా కొత్తకోట పాలెం. జగ్గయ్యపేట మండలం లోని గండ్రాయి కి చెందిన యువతిని (18) సంవత్సరం క్రితం వివాహం చేసుకున్న రాజేంద్ర తరచూ కుటుంబ కలహాలు భార్య పై అనుమానంతో ఆత్మహత్య చేసు కున్నాడని మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు చేసినట్టు తెలియజేసారు.అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహం తరలించారు.



## బి.పి. మండల్ జయంతి ఉత్సవాలలో వి జగదీశ్వర్ గౌడ్





### తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీల ఆరాధ్యదైవం బీపీ మండల్ జయంతి ఉత్సవాలు

హైదరాబాద్, **ఆగస్టు 8 ,(వార్తాప్రభ ప్రతినిధి)** బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ని పురస్కరించుకొని వారోత్సవాలు తేదీ 7 ఆగస్టు నుండి 25 ఆగస్టు వరకు జయంతి వేడుకలు జరుపుటకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిశ్చయం అయింది. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో బిసి కమిషన్ బిపి మండల్ చైర్మన్ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా తిరిగి బీసీలకున్న సమస్యలు,కష్టాలను పేదరికాన్ని దృష్టిలో ఉంచుకొని 42 సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. అందులో కేవలం కొన్ని సిఫార్సులను మాత్రమే అమలు చేయడం జరిగింది. మండల్ వారోత్సవాల లో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బీసీ ప్రముఖ నాయకుడు కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ , బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ సందర్భంలో బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారమే ముఖ్యమని పేదరికం దూరమవ్వటానికి అధికారమే అవసరమని బీపీ మండల్ గారి 42 సిఫార్సులను అమలు పరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరడం జరిగింది. బిసి కులాలు, కుల సంఘాలు బీసీలందరు ఏకమై మన సమస్యలను తీర్చుకోవడానికి పేదరికాన్ని నిర్మూలించడానికి అదేవిధంగా విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం మరెన్నో మరెన్నో ..

ప్రజల జీవన విధానంలో పేదరికము, ఆత్మహత్యలు ఆకలి చావులు లేని రాజ్యం తీసుకొని రావటానికి ఎస్సీ ఎస్టీ బీసీలను కలుపుకొని బహుజన రాజ్యమును స్థాపిద్దామన్నారు.అధికారం గెలుచుకుందామని దానికి అందరూ సహకరించాలని బీసీలు ఏ పార్టీలో ఉన్న బీసీల ఉద్యమాన్ని గుర్తించి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్య నాయకులు కూడా సహాయ సహకారాలు అందించాలని జగదీశ్వర్ గౌడ్ ని కోరడం జరిగింది.శేరి లింగంపల్లి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ని విన్నవిస్తూ బీసీ పోరాటంలో మీరు కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాకు సహకరించి సహాయ పడాలని కోరడం జరిగింది. బీపీ మండల్ జయంతి వారోత్సవాలు పురస్కరించుకొని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తన సందేశంలో నిన్ననే ఢిల్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలకు న్యాయం చేద్దామని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగింది అనేకమంది కాంగ్రెస్ ఎంపీలు నాయకులు అందరూ పాల్గొని బీసీలకు మద్దతుగా నిలబడి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి బిసి ధర్నాలో పాల్గొని 42 శాతం రిజర్వేషన్ తప్పకుండా ఇస్తామని పేర్కొనడం జరిగింది. జగదీశ్వర్ గౌడ్ గ బీసీలు ఎక్కడ ఉద్యమం చేసిన నా సహాయ సహకారాలు ఎప్పటికీ మీ వెంట ఉంటాయని అదేవిధంగా మీరందరూ ఐకమత్యంతో ఏకంగా ఉండి పోరాటం చేయాలని బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరిని కలుపుకొని పోవాలని ఐకమత్యంతో చేసిన ఉద్యమాలు అన్ని సక్సెస్ అవుతాయని తెలియజేసుకుంటూ ప్రజలు కూడా సహకరించాలని ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరూ బీసీ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. మండల్ వారోత్సవాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో పాటుబీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులైన నర్సింగ్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, సెక్రెటరీ, సీనియర్ పాత్రికేయులు రామకృష్ణ గౌడ్, జర్నలిస్ట్ శ్రీనివాస్ గౌడ్, రామలింగ గౌడ్, గోపి నగర్ సైదులు, ఆర్టీసీ సురేష్ యాదవ్, పద్మశాలి సాగర్, మణికంఠ, ఎం ఐ జి సెక్రెటరీ శ్రీరాములు ప్రధానంగా మహిళా మణులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కన్వీనర్ లలితా రాణి, ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ, కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీలత, సెక్రటరీ వాసుకి అభిమానలు, మహిళలు పాల్గొనడం జరిగింది. బీసీ సంఘాల నాయకులు బీసీ పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు .

# వైయస్సార్ విగ్రహం తొలగింపు పై వైసీపీ డ్రామాలు హాస్యాస్పదం

● జాతీయ నాయకుల విగ్రహం తొలగించి పాయిఖానాల దగ్గర పడవేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు

● అభివృద్ధి సంక్షేమం ఎజెండాతో కూటమి ప్రభుత్వం కొనసాగుతుంది ● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఎన్నడు ఎక్కడ లేని విధంగా వైసీపీ మొండితోక సోదరుల ఐదేళ్ల పాలన మొత్తం విగ్రహాల చుట్టూ వివాదాలతో నడవడానికి, నడిపించడానికి కారణాలు ఏమిటి ? అని స్థానిక శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వైసీపీ నాయకులను ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక గ్యాంగ్ గాంధీ సెంటర్లో గల వైయస్సార్ విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు తొలగించడానికి నిరసనగా వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాలలో చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే సౌమ్య తీవ్రంగా ఖండించారు.ప్రజలు అడిగే ఏ ప్రశ్నలకు జవాబు చెప్పలేక..? ఏ సమస్యల నుండి ప్రజలను డైవర్ట్ చేయడానికి..? వైసీ నాయకులు కొత్త డ్రామాకు జర లేపారని ఆమె హేళన చేశారు.గాంధీ సెంటర్‌లో చట్టబద్ధంగా విగ్రహాన్ని తొలగించి నప్పుడు వైసీపీ నాయకులు ఎందుకు గగ్గోలు పెడుతున్నారు.గతంలో వీరు అనుసరించిన తీరును ప్రజలు ఇంకా మరిచిపోలేదు. అప్పుడు జాతీయ నాయకులు, దేశ నేతల విగ్రహాలను అర్ధరాత్రి పూట జె.సి.బి.లతో కూల్చి, వాటిని మున్సిపల్ కార్యాలయం బాత్‌రూమ్‌ల పక్కన పడవేసినప్పుడు ఈ మొసలి కన్నీరు ఏమయ్యాయి అని ఆమె ఆగ్రహం వ్యక్తపరిచారు. ఆనాటి దారుణాలను ప్రశ్నించిన అప్పటి ప్రతిపక్ష నేత,ఒక మహిళా అని కూడా చూడకుండా అమానుషంగా లాగి పడేసి, అక్రమంగా కేసులు బరాయించిన విషయాన్ని నియోజకవర్గ ప్రజలు ఇంకా మర్చిపోలేదు అని అన్నారు. ఆమె తండ్రి, మాజీ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు విగ్రహాన్ని కూడా ఎన్నికల వరకు అక్కడే పడేసి అవమానించారనీ సౌమ్య ఆవేదన వ్యక్తపరిచారు అలాంటి అరాచకాలు చేసిన వారే ఇప్పుడు చట్టబద్ధ చర్యలపై గగ్గోలు పెట్టడం హాస్యాస్పదం అని సౌమ్య అన్నారు. కేవలం వైయస్సార్ విగ్రహానికి అడ్డుగా వస్తున్నాయని జాతీయ నాయకుల విగ్రహాలు తొలగించిన దారుణమైన సంఘటనను ప్రజలు మరచిపోలేదని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కక్షపూర్వతమైన చర్యలకు పాల్పడదని మా ప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి సంక్షేమం మాత్రమేనని సౌమ్య పునరుద్ఘాటించారు.

# నేతన్నలకు ఇచ్చిన హామీలను శరవేగంగా అమలు చేసిన కూటమి ప్రభుత్వం

**-రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య**

**మంగళగిరి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఎన్నికల ప్రచారంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను శరవేగంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచే రాష్ట్ర చేనేత రంగానికి నూతన దిశ చూపేందుకు నిరంతరం కృషి చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానంతరంగా అత్యధిక ప్రజలు ఆధారపడిన రంగంగా చేనేత నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019-24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. 2024 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చేనేత కష్టాలు పరిష్కరించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యువనేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**చేనేత అభివృద్ధికి ముఖ్యంగా తీసుకున్న చర్యలు ఇలా ఉన్నాయి:**

**నూతన టెక్స్‌టైల్స్ పాలసీ :** రూ.10 వేల కోట్ల పెట్టుబడితో ఈ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

**ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు :** చేనేత ఉత్పత్తుల ఆధునీకరణకు ఇది తోడ్పాటునిచ్చే విధంగా ఉంటుందని పేర్కొన్నారు.

**హ్యాండ్లూమ్ మ్యూజియం :** రాజధాని అమరావతిలో చేనేత వారసత్వాన్ని ప్రదర్శించేందుకు మ్యూజియం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నేతృత్వంలో ప్రారంభించిన పథకాలు చేనేత కుటుంబాల్లో ఆనందం నింపాయి. ముఖ్యంగా



**ఉచిత విద్యుత్ పథకం :** చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలులోకి తీసుకువచ్చారు. ఇందు కోసం కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు ఖర్చు చేయనుంది. జీఎస్టీ మినహాయింపు : చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.15 కోట్లు చెల్లించనుంది.

**త్రిఫ్ట్ నిధుల పునరుద్ధరణ :** గత ప్రభుత్వం నిలిపివేసిన త్రిఫ్ట్ నిధులను మళ్లీ అమలులోకి తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం, 5,386 నేతన్నలకు రూ.5 కోట్లను విడుదల చేసింది.అంతేకాదు, చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంతో పాటు నేతన్నలకు ఏడాదికి రూ.25000 చేనేత సహకార సంఘాల ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త అనే లక్ష్యాన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతన్నలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ చర్యలన్నీ చేనేత రంగాన్ని స్థిరంగా నిలబెట్టడమే కాకుండా, ఆదాయ వనరులను పెంచి, గౌరవప్రదమైన జీవనోపాధిని కల్పించనున్నాయి. చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేస్తూ, నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం అంకితభావంతో ముందుకుసాగుతోంది. ఇది మాత్రమే కాకుండా చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ పింఛన్ భరోసా కింద నెలనెల రూ.4000 అందజేస్తున్నారు" అని తెలిపారు.

# చిన్న బీమా ప్రీమియం కుటుంబానికి పెద్ద రక్ష



**శంఖవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాల్లో మనం చేసుకున్న చిన్న ప్రీమియం కుటుంబానికి రక్షణగా నిలుస్తుందని భారతీయ స్టేట్ బ్యాంక్ తుని రీజనల్ బ్రాంచ్ అధికారి ఎలీషా రాయుడు పేర్కొన్నారు. సెంటర్ ఫర్ ఫెనాన్స్ లిటరసి క్యాంప్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధి కొత్తపల్లి శ్రీ సీతారాముల ఆలయంలో ప్రజలకు భీమా పథకాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎలీషా రాయుడు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని సామాన్యులు అందరి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు రకాల పథకాలను అమలు లోనికి తీసుకొచ్చిందని అన్నారు. అందులో భాగంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో రూ. 20 లకే 2 లక్షలు, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో రూ. 436 లకే రూ. 2 లక్షలు చొప్పున జీవిత భీమా లభిస్తుందని సూచించారు. జీవిత బీమా అనేది ప్రతి ఒక్కరూ తప్పకుండా తీసుకోవాలని, కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఊహించని రీతిలో మరణించిననప్పుడు ఇంటిల్లిపాదీ ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా బయట పడవచ్చునని తెలిపారు. ప్రమాదంలో పాక్షిక అంగ వైఫల్యానికి రూ. 1 లక్ష వరకు బీమా పరిహారం కూడా వర్తిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. భారతీయ స్టేట్ బ్యాంకు వివిధ పొదుపు, బీమా పథకాల ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంఖవరం భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి.సాయిమనోజ్, శంఖవరం మండల మాజీ జెడ్పీటీసీ. సభ్యులు ఈగల అప్పారావు, ఫైనాన్స్ లిటరేచర్ క్యాంప్ సిబ్బంది షేక్ దాదా, బి.రత్నరాజు, ఎండి.మొహిద్దీన్, బొర్రా నాగేంద్ర, కోన బాబ్జీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనసేన నేత రాయపూడి తనయుడికి ప్రముఖుల శుభాశీస్సులు



**అవనిగడ్డ, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి,ప్రముఖ న్యాయవాది రాయపూడి వేణుగోపాల్ రావు తనయుడు సాయి అనిరుద్ వివాహమహోత్సవం సందర్భంగా వివాహ క్రతువులకు పలువురు ప్రముఖులు హాజరై వరుడు రాయపూడి సాయి అనిరుద్ కు శుభాశీస్సులు అందించారు.శనివారం ద్వారకా తిరుమలలో సాయి అనిరుద్ వివాహం జరగనున్న నేపథ్యంలో అవనిగడ్డ లోని రాయపూడి వేణుగోపాల్ రావు స్వగృహం వద్ద జరిగిన వివాహ క్రతువులకు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు, అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్,యువ నేత మండలి వెంకట్రామ్ (రాజా), ఎఎంసి చైర్మన్లు కొల్లూరు వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ,వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, మాజీ ఎఎంసి చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు,జనసేన నేతలు అమ్మిశెట్టి వాసు ,బూరగడ్డ శ్రీకాంత్,యాసం చిట్టిబాబు,ఆవుల బసవయ్య లతో పాటు పలువురు అధికార అనధికార ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు తదితరులు కార్యక్రమానికి హాజరై వరుడు రాయపూడి సాయి అనిరుద్ కు శుభాశీస్సులు అందించారు.



# గుడులవాడ గుడివాడలో వరలక్ష్మీ వ్రత-శోభ







**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఆడపడుచులు వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు చేసుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పలు ఆలయాల్లో అమ్మవార్లను కరెన్సీ నోట్లు, పూలతో విశేషంగా ఆలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

**శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో.. :** స్థానిక గౌరీ శంకరపురంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో మూడవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా జరిగిన కుంకుమార్చన కార్యక్రమం.. నేడు అమ్మవారిని మంగళ సౌభాగ్యకరంగా గాజుల అలంకరణ నిర్వహించడం జరిగింది. మంగళ గౌరీ గా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు తరలివచ్చారు. రేపు శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి విశేష అభిషేకాలు అమ్మవారికి అర్చన కార్యక్రమాలు సాయంత్రం సుహాసినిలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల గోపాలరావు తెలియజేశారు. గాజుల అలంకరణకు సహకరించిన భక్తులకు మరియు ఆలయ అర్చక స్వామి లంక గిరిచంద్రకి మరియు రాజేష్ శర్మ లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినారు.

**శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో.. :** శ్రావణమాసం మూడవ శుక్రవారం కావడంతో నేడు ధనియాలపేట విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో వైభవంగా జరిగిన పూజా కార్యక్రమాలు.. మూడవ శ్రావణ శుక్రవారం కావడంతో నేడు అమ్మవారిని శ్రీ వరలక్ష్మీ దేవిగా అలంకరించి తెల్లవారుజాము నుండి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమం, కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది. రాబోయే నాలుగవ శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయంలో అమ్మవారికి పుష్పాలంకరణ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రావణ మా సపూజ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ అర్చకులు పునీత్ శర్మ కోరారు.

# అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ రమణకు శుభాకాంక్షలు తెలిపిన ఫైర్ సర్వీస్ నాయకులు కుమార్..



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ఏపీ అగ్నిమాపకశాఖ నూతన డైరెక్టర్ జనరల్ గా ఆరవ తేదీన బాధ్యతలు చేపట్టిన పి. వెంకటరమణను గుడివాడ అగ్నిమాపక శాఖ ఉద్యోగి, ఏపీ ఫైర్ సర్వీస్ మాజీ కోశాధికారి వై.యల్. కుమార్, విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ రమణకు పుష్పగుచ్ఛం అందించి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. 1998 గ్రూప్-1 ఆఫీసర్ గా ఎంపికై కృష్ణా జిల్లా అగ్నిమాపక అధికారి గా ఉద్యోగబాధ్యతలు ప్రారంభించి అంచలంచలుగా ఎదిగి వివిధ హోదాల్లో ఉమ్మడి ఏపీ మరియు విభజన ఏపీలో అనేక సేవలు అందించిన వెంకటరమణ డైరెక్టర్ జనరల్ గా ఎంపిక కావడం పట్ల కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వెంకటరమణ బాధ్యతలు చేపట్టడం అగ్నిమాప శాఖ అభివృద్ధికే కాక, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తారని కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమర్థవంతుడైన వెంకటరమణను స్టేట్ జనరల్ గా నియమించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ఏపీ ఫైర్ సర్వీస్ తరపున కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# సంచార పశువులు బందులదొడ్డికి తరలింపు



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘం పరిధిలో రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను బందులదొడ్డికి తరలించామని మున్సిపల్ కమీషనర్ మనోహర్ తెలిపారు. ఇందులో 100 పశువులు ఉన్నాయన్నారు. సదరు పశువుల యజమానులు సోమవారం పురపాలక సంఘంలో పెనాల్టీ చెల్లించి వదిలించుకోవాలన్నారు. అలాగే పశువులను మరల రోడ్ల మీద వదలమని హామి పత్రం సమర్పించాలని సదరు పశువులను తీసుకొని వెళ్ళకపోతే గోశాలకు తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ పేర్కొన్నారు. కావున సదరు పశువుల యజమానులు పెనాల్టి కట్టి వాటిని తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.



ఈనెల 24న మచిలీపట్నం -విరాట్ విశ్వ భవనము నందు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ వారీ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మరియు ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ విద్యార్థులు 24 -25 సంవత్సరంలో 500 మార్కులు దాటిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పుష్కారము మెడలు బహుకరించుటకు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ ఇవ్వనున్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ గారిని కలసి ఈ మేరకు ఆహ్వాన పత్రం ఇస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు చింతలూరు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వరద వెంకటేశ్వరరావు, చిట్టూరి ప్రవీణ్ కుమార్, గిరిధర్, వానపాముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :**

# జనసేనలో చేరిన చందు రెడ్డి



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి (చందు రెడ్డి) గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ నాయకత్వంలో పిఎస్‌సి చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరారు. తెనాలి లోని మంత్రి కార్యాలయంలో చంద్రశేఖర్ రెడ్డికి మనోహర్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్, గుడివాడ ఇన్చార్జి శ్రీకాంత్, జిల్లా కన్వీనర్ బండి రామకృష్ణ లు చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ ఇన్చార్జి శ్రీకాంత్ నాయకత్వంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీలో పనిచేస్తానని ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా నందివాడ మండలంలో జనసేన బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో కూడా కొండపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజాసేవ చేయాలనుకునే వారికి, నిబద్ధత గల వ్యక్తులకు జనసేనలో ఇప్పుడు స్థానం ఉంటుందని ఈ సందర్భంగా గుడివాడ ఇన్చార్జి శ్రీకాంత్ అన్నారు. కొండపల్లి ట్రస్ట్ ద్వారా చందు రెడ్డి ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్నారని అలాంటి మంచి వ్యక్తి పార్టీలో చేరడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# న్యాయవాది "సివిజి"కి డాక్టరేట్



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** చిట్టీ నిధుల చట్టంపై పరిశోధనకు గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్ళ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది చిత్తరువు వేణుగోపాలరావు (సివిజి) డాక్టరేట్ పొందినట్లు ఆయన శుక్రవారం తెలిపారు. చట్టపరమైన సంస్కరణలు ప్రజాసేవ, భారత న్యాయవ్యవస్థ అభివృద్ధికి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా తనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ బహుకరించిందన్నారు. ప్రత్యేకించి చిట్టి నిధుల చట్టంపై తాను చేసిన లోతైన పరిశోధనకు గాను ఇది లభించిందన్నారు. ఈ గౌరవాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని చారిత్రక ఠాగోర్ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్య, న్యాయ మరియు రాజకీయ రంగాల ప్రముఖులు హాజరై తనను అభినందించారని తెలిపారు.

# మేనేజ్‌మెంట్ విద్యార్థులకు కార్పొరేట్ అవకాశాలపై అవగాహన



**గుడివాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ మరియు డిపార్టుమెంటు అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆధ్వర్యంలో కార్పొరేట్ రంగంలో ఉద్యోగఅవకాశాలు మీద అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథి ఉపన్యాసకులుగా విచ్చేసిన డాక్టర్వివేక్ రాజశేఖర్, ఫెలో మెంబెర్ అఫ్ కాస్ట్ అండ్ మేనేజ్ మెంట్ అకౌంట్స్, ఐ.సి.ఎ.ఐ, కలకత్తా వారు ప్రసంగిస్తూ కార్పొరేట్రంగములో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ ఉద్యోగంతో పోలిస్తే కార్పొరేట్రంగములో ఉద్యోగాలకు ఎన్నో ఆర్ధిక ప్రయోజనాలు ఉన్నాయని వాటిని విద్యార్ధిని, విద్యార్థులు అంది పుచ్చుకోవాలని తెలియజేసారు. విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పెంపోదించుకోవాలని మరియు కార్పొరేట్రంగములో ఉన్నటువంటి అనేక విధానాలను గురించి తెలుసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె.ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. డిపార్టుమెంటు విభాగాధిపతి శ్రీమతి డాక్టర్ ఎం.బి.సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు, మరియు కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సంగీతాన్ని ఆదరించాలి

● ఆధ్యాత్మిక చింతన కలిగిన గాన ప్రియులు అంతరించిపోతున్నారు ● ఇటువంటి సమయంలో వరలక్ష్మి నారాయణ విజయవాడ వచ్చి గాన కచేరి చేయటం అభినందనీయం ● ఏసీబీ జడ్జి వై భాస్కర రావు





**విజయవాడ,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** ది బెజవాడ బార్ అసోసియేషన్ లో ప్రముఖ గాయని వరలక్ష్మి నారాయణం చే ఆధ్యాత్మిక గాన కచేరి జరిగింది. ఈ సభను ఉద్దేశించి బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఏకే బాషా మాట్లాడుతూ ఈ ఆధునిక జీవనంలో ఎన్నో ఒత్తిడిలకు గురవుతున్నామని ముఖ్యంగా న్యాయవాదులు ఇంకా మానసికంగా ఒత్తిడిలకు గురవుతున్నారని ఎలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తూ ఉండటం చేత ఆధ్యాత్మిక చింతన పెరిగి మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఈ కార్యక్రమానికి వచ్చి బెజవాడ బార్ అసోసియేషన్ లో గాన కచేరి నిర్వహించిన వరలక్ష్మీ నారాయణ కి ధన్యవాదాలు తెలిపి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి అయిన ఏసీబీ కోర్టు జడ్జి శ్రీ పి భాస్కర రావు మాట్లాడుతూ ఈ కాలంలో ఇలా ఆధ్యాత్మిక చింతన గలిగిన గానప్రియులు అంతరించిపోతున్న తరుణంలో వరలక్ష్మీనారాయణ మన బెజవాడ వారికి వచ్చి ఈ విధంగా గానాలాపన చేయటం ఎంతో ఆనందదాయకమని ఇటువంటి కలలను పోషిస్తున్న వరలక్ష్మి గారికి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని ప్రకటించి ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ హాజరై 108 దేవాలయాలలో 5000 లకు పైగా కచేరీలు చేసి న్యాయవాదులకు దేవాలయమైన బెజవాడ బార్ అసోసియేషన్ లో ఈ గానకచేరి చేయటం బెజవాడ సభ్యుల అదృష్టం గాను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు వి హాజరతయ్య గుప్తా ప్రసంగించి సీనియర్ న్యాయవాది అయిన చీదెళ్ల నాగేశ్వరరావు ని సత్కరించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ పిల్లా శ్రీనివాసరావు , జాయింట్ సెక్రెటరీ జి వరాహలక్ష్మి మరియు గవర్నింగ్ బాడీ, , మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కచేరీలో ప్రముఖ గాయని వరలక్ష్మి నారాయణ గారు కీర్తించిన అన్నమయ్య కీర్తనలకు బెజవాడ బార్ సభ్యులందరూ మంత్రముగ్ధులయ్యారు.



# భారతదేశ రొయ్యల ఎగుమతి రంగాన్ని రక్షించండి

## -రైతులకు న్యాయం చేయండి : బీద మస్తాన్ రావు యాదవ్




**తిరుపతి,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రాజ్యసభలో జీరో అవర్ లో ఆక్వారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు మరియు వాటి పరిష్కారం కొరకు కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన విధాన నిర్ణయాలపై సుదీర్ఘంగా బీద మస్తాన్ రావు యాదవ్ వివరించారు.భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద వెనామి రొయ్యల ఎగుమతిదారుగా నిలుస్తోంది. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో 7.16 లక్షల మెట్రిక్ టన్నుల వెనామి రొయ్యలను ?40,013 కోట్లు విలువతో ఎగుమతి చేసింది. అయినప్పటికీ, ప్రపంచ మార్కెట్ లో ధరలు 15%-%20 శాతం తగ్గడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో చాలా మంది రైతులు రొయ్యల సాగును నిలిపివేశారు.అంతేకాకుండా, అమెరికా ఇప్పటికే 26 శాతం సుంకం విధించగా, 2025 ఆగస్టు 27 నుండి అదనంగా మరో 25 శాతం సుంకం విధించనుంది. దీనివల్ల ?7 బిలియన్ల ఎగుమతులకు ముప్పు ఏర్పడింది. ఎఫ్ డి ఏ ,ఈ యు వంటివి 2022%-%24 మధ్య 150 పైగా సరఫరాలను నిర్బంధ ఔషధాల వినియోగం, ట్రేసబిలిటీ లోపం కారణంగా తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి నాలుగు కీలక విజ్ఞప్తులు శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ చేశారు. అందులో మొదటిగా హేచరీ నుండి ఎగుమతి దశ వరకు బ్లాక్‌చెయిన్ ఆధారిత ట్రేసబిలిటీ అమలు చేయాలని కోరారు. ఎంపీ ఈ డి ఏ ద్వారా రొయ్యలలో యాంటీబయాటిక్స్ ధృవీకరణ, పరీక్ష కేంద్రాల విస్తరణ అవసరం ఉందన్నారు.పి ఎం ఎం ఎస్ వై ద్వారా యూనిట్లు, మొబైల్ చిల్లింగ్ సౌకర్యాలకు 50%-%70% సబ్సిడీలు కల్పించాలన్నారు. యూరప్, జపాన్, మధ్యప్రాచ్య దేశాలకు మార్కెట్ విస్తరణ చేయాలని కోరారు. మస్తాన్ రావు యాదవ్ పై సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తూ రైతుల జీవనాధారాన్ని కాపాడటానికి భారత ప్రభుత్వం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ వెలుపల శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ మాట్లాడుతూ అమెరికా సుంకం పెంచిన కారణంగా రొయ్యల పరిశ్రమలో ఎదురయ్యే సమస్య తాత్కాలికమేనని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ట్రంప్ విధించిన కొత్త పన్ను అమలులోకి రావటానికి ఇంకా 21 రోజుల సమయం ఉందని ఈలోగా అమెరికా బృందం మన దేశానికి వస్తున్నదని, పెంచిన పన్నులపై దేశ పెద్దలు, నిపుణులు వారి తో చర్చించి సమస్యకు త్వరలో పరిష్కారం కనుగొంటారని చెప్పారు.

# అమెరికాకు భారత్ భారీ షాక్: కీలక ఆయుధ ఒప్పందాలకు బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించాల్సి ఉండగా, ఆ పర్యటన కూడా రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ కారణంగా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దీంతో మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. అయితే, ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని భారత్ పేర్కొంది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత వర్గాలు తెలిపాయి. అయితే, ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతానికి ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఓ భారత అధికారి తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్, సంప్రదాయంగా రష్యాపై ఆధారపడినా, ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం

## -కార్యక్రమాన్ని నిర్వహించిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్





**హైదరాబాద్, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ శ్రావణ శుక్రవారం సందర్భంగా తన స్వగృహంలో వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలను కుటుంబ సభ్యులతో పాటు నిర్వహించారు. ప్రపంచంలోని ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆ వరలక్ష్మి దేవతను కోరుకున్నానని అన్నారు. భారతదేశంలోని ప్రజలందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇల్లు ఈ పండుగ వేళ అందరికీ శుభాలు కలగాలని అందరూ సంతోషంగా ఒక ఆత్మీయంగా పలకరించుకొని అన్యోన్యంగా ఉండాలని అన్నారు.

# ప్రారంభం దశలో క్యాన్సర్ గుర్తిస్తే ప్రాణాపాయం తప్పించవచ్చు



**కె.గంగవరం,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునని ప్రముఖ ఆంకాలజిస్ట్ ట్రినిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విజయమోహన్ ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బ్రదర్ రిక్కీగూటం తెలిపారు రామచంద్రపురం నియోజకవర్గం దాక్షారామం కే. గంగవరంలో రోటరీ క్లబ్ కాకినాడ ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ట్రినిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రేస్ ఫౌండేషన్ వారి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ కాకినాడ ప్రెసిడెంట్ తడాల బుజ్జి అధ్యక్షత వహించిగా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బ్రదర్ రిక్కీగూటం ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించారు.క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు వచ్చిన మహిళను హైదరాబాద్ గ్రేస్ ఫౌండేషన్ వారి వాహనంలో మెమోగ్రఫి పామీర్ టెస్ట్ నిర్వహించి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి రోటరీ క్లబ్ కాకినాడ సౌజన్యంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బ్రదర్ రిక్కీ గూటం ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ మోహన్ లు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రారంభిస్తులో గుర్తించి చికిత్సను అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సిహెచ్ సాగర్ కుమార్ ట్రినిటీ హాస్పిటల్ వైద్యులు, డాక్టర్ రామ్ శెట్టి డాక్టర్ శ్రవణ్ వంశి డీజే డెంటల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం అంకిత డాక్టర్ బి జో ప్రవీణ్ పిఠాపురం సిఎంసి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బి ప్రకాష్ ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ మోహన్ గ్రేస్ ఫౌండేషన్ హైదరాబాద్ వైద్యులు డాక్టర్ సందీప్, డాక్టర్ ఎం మైకేల్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ సభ్యులు రోటరీ క్లబ్ కాకినాడ సభ్యులు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

(మొదటి పేజీ తరువాయి)

సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు. భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

# నారా లోకేశ్ సొంత టీమ్ యాక్టివ్

## చివరికి ఆయన కూడా సైడ్

**విజయవాడ, ఆగష్టు 8 (వార్తాప్రభ) :** రెండో ఏడాదికే..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినట్లు కనిపిస్తోన్నాయి. సర్దుబాటు గొడవలు ఇప్పుడిప్పుడే బీజం వేసుకుంటోందనే అంచనాలు ఉన్నాయి.రెండు నెలల కిందట తొలి వార్షికోత్సవాన్ని జరుపుకొంది టీడీపీ కూటమి ప్రభుత్వం. తొలి ఏడాదిని విజయవంతంగా పూర్తి చేసుకుంది. గత ఏడాది జూన్ 12వ తేదీన రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఇతర మంత్రులు ప్రమాణం స్వీకారం చేశారు. రోజులు గడుస్తున్న కొద్దీ కూటమిలో లుకలుకలు నెలకొంటోన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. జనసేన శాసన సభ్యులు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న నియోజకవర్గాలతో పాటు, ఆ పార్టీ బలంగా ఉన్న చోట్ల తెలుగుదేశం పార్టీ పెత్తనం, ఆధిపత్య ధోరణి అధికమౌతూ వస్తోందని చెబుతున్నారు. ఈ పరిణామాల మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్.. సొంతంగా తనకంటూ ఓ ఇమేజ్, బ్రాండ్ ను సృష్టించుకుంటోన్నారని, ఈ క్రమంలో పవన్ కల్యాణ్ ను పక్కన పెట్టాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం ఊపందుకుంటోంది. దీనికి మరింత బలాన్ని చేకూర్చేలా.. రైజ్ సర్వే సంస్థ చీఫ్ ప్రవీణ్ పుల్లట ఓ ట్వీట్ చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎదగాలని నారా లోకేష్ ప్రయత్నాలు సాగిస్తోన్నారని, దీనికోసం తన సొంత టీమ్ ను రంగంలోకి దించారనేది దీని సారాంశం.ఈ క్రమంలో నారా లోకేష్ ఇప్పటికే సొంత టీమ్ ను ఏర్పాటు చేసుకున్నారని, పలు మంత్రిత్వ శాఖలను కూడా పర్యవేక్షిస్తోన్నారని ప్రవీణ్ పుల్లట వెల్లడించారు. ఫలితంగా వచ్చే రెండు సంవత్సరాలు.. ఏపీ రాజకీయాలకు అత్యంత కీలకంగా మారబోతోన్నాయని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో ఏపీ రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని అంచనావేశారు. అదే నిజమైతే.. దీనికి టీడీపీ కూటమి భాగస్వామ్య పార్టీ జనసేన ఎలా స్పందిస్తుందనేది చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా నారా లోకేష్ ప్రాజెక్ట్ కావడం అంటే.. దాదాపుగా పవన్ కల్యాణ్ ను సైడ్ చేసినట్టే అవుతుందనేదనడంలో సందేహాలు అక్కర్లేదు. దీనికి పవన్ కల్యాణ్ గానీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అంగీకరిస్తారా? అనేది ఆసక్తికరం. మరో 15 సంవత్సరాలు టీడీపీ కూటమి అధికారంలో ఉండాలని కోరుకుంటోన్నట్లు పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో బాహాటంగానే వెల్లడించిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలు వ్యాఖ్యలు టీడీపీ కూటమికి మాత్రమే పరిమితమా? లేక ముఖ్యమంత్రి అభ్యర్థికి కూడా వర్తిస్తాయా? అనే విషయంపై చర్చ జరుగుతోంది.

# శ్రీ తిరుపతమ్మ కు శ్రావణ మాసం సారెను సమర్పించిన. మహిళలు..



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన మహిళలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి శ్రావణమాసం సారెను శుక్రవారం సమర్పించారు. గ్రామం లో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని సమర్పించారు,ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పదహారేళ్ళ శ్రీసిటీ ప్రగతి ప్రస్థానం

## - 45 వేల కోట్ల పెట్టుబడులు, 31 దేశాలకు చెందిన 240o పరిశ్రమలతో సుస్థిర అభివృద్ధి




(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యాన్ని అభినంధించారు.'వర్క్-లివ్-లెర్న్-ప్లే' సూత్రంతో ఎస్ ఈ జెడ్, డి టి జెడ్, ఎఫ్ టి డబ్ల్యూ జెడ్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ లుగా విభజించబడి సమ్మిళిత వృద్ధికి చిరునామాగా మారిన శ్రీసిటీ మోడల్ భారతీయ పారిశ్రామిక ప్రణాళికలో అరుదైనది. దీని సమ్మతి ఆధారిత భూసేకరణ, మహిళల ఉపాధి దృష్టి, ప్రశాంత పారిశ్రామిక అనుకూల వాతావరణం నూతనంగా అవతరించనున్న పారిశ్రామిక కేంద్రాలకు ఓ చక్కని కేస్ స్టడీగా చెప్పొచ్చు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్, కోపెన్‌హాగన్ బిజినెస్ స్కూల్ మరియు భారతదేశంలోని శిక్షణ అకాడమీలు వంటి ప్రముఖ సంస్థలు శ్రీసిటీ మోడల్‌ను భవిష్యత్తు అభివృద్ధికి ఒక ప్రామాణికంగా నమోదు చేశాయి. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 లో భాగంగా ఆర్థిక అభివృద్ధిపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ రాష్ట్రవ్యాప్తంగా శ్రీసిటీ మోడల్‌ను అనుసరించాలని గట్టిగా సిఫార్సు చేయడం గమనార్హం.

**వ్యాపారమే కాదు.. సామాజిక సేవలోను :** పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు పరిసర ప్రాంతాల సామాజిక ఆర్థికాభివృద్ధిలోను శ్రీసిటీ పాత్ర, ప్రభావం శ్లాఘనీయం. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, సామాజిక మౌళిక సదుపాయాలు, జీవనోపాధి వంటి వివిధ కీలక సామాజిక అవసరాలపై సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు గత 17 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు. 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుని శుక్రవారం (8.8.2025) తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ తో కలసి శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పలు పరిశ్రమల ఉద్యోగులు, విద్యార్థులు ఇందులో రక్తదానం చేశారు.

ప్రపంచ పటంలో స్థానం : ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల నుండి "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" వరకు శ్రీసిటీ 17 సంవత్సరాల ప్రయాణం దాని దార్శనికత, స్థితిస్థాపకత, సమ్మిళిత వృద్ధిని చాటి చెబుతోంది. పెట్టుబడుల కేంద్రంగానే కాకుండా, ప్రణాళికాబద్ధమైన సామాజిక మౌళిక సదుపాయాల ద్వారా భారతదేశ పారిశ్రామిక భవిష్యత్తును రూపొందించే అత్యుత్తమ ప్రదేశంగా ప్రపంచ పటంలో శ్రీసిటీ స్థానం దక్కించుకుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# ఉపరాష్ట్రపతిగా తెలంగాణ నేత లక్ష్మణ్



(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ పదవి ఖాళీ అయింది. ఆయన పదవీకాలం వాస్తవానికి ఆగస్టు 2027 వరకు ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మధ్యంతర ఎన్నికల ద్వారా ఎన్నికైన వ్యక్తికి పూర్తి ఐదేళ్ల పదవీకాలం ఉంటుంది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘం ప్రారంభించింది. సెప్టెంబర్ 9న ఎన్నికలు నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21న చివరి తేదీగా ప్రకటించింది. 22న నామినేషన్ల పరిశీలన, 25న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈసీ పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం పార్లమెంటులోని ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికలో ఎంపీలందరూ (ఎన్నికైనవారు, నామినేటైనవారు) పాల్గొంటారు. సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటు పద్ధతి ద్వారా ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి. కాగా ఈసారి దక్షిణాదికి ఉప రాష్ట్రపతి పదవి కేటాయిస్తే డా, లక్ష్మణ్ కు అవకాశం దక్కనుందన్న ప్రచారం సాగుతోంది.

# లిక్కర్ స్కాం : పవన్ ఒక్కరే సేఫ్!



(మొదటి పేజీ తరువాయి)

మారింది. దాదాపు పదేళ్లుగా రాజకీయాల్లో కీలకంగా ఉన్న పవన్ వద్దకు ఒకసారి కూడా వెంకటేశ్ నాయుడు వెళ్లలేదా? లేక పవన్ మాత్రమే ఆయన ఎవరో తెలుసుకుని అపాయింట్‌మెంట్ ఇవ్వలేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ముఖ్యమంత్రి, మంత్రి వంటి స్థాయి ఉన్న నేతల వద్దకు చాలా మంది వచ్చి కలుస్తుంటారు.. లిక్కర్ స్కాంలో నిందితుడు అయిన వెంకటేశ్ నాయుడు సైతం తన ప్రయోజనాల కోసం నేతలు అందరిని కలిసినట్లు చెబుతున్నారు. అయితే ఆయన పవన్ ను కలుసుకోకపోవడమే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ పవన్ ను కూడా వెంకటేశ్ నాయుడు కలిసి ఉంటే వైసీపీ మరింతగా అస్త్రాలు సంధించేది. అదే సమయంలో తమ పార్టీతో అతడి సంబంధం లేదని ఇంకా బలంగా చెప్పగలిగేది. కానీ, పవన్ ఈ విషయంలో విపక్షానికి ఆ అవకాశం ఇవ్వలేదని అంటున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188